بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్
తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4
సంచిక 33-34

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**15-22 ఆగష్టు 2019, 13-20 జుల్ హజ్ 1440, హి.ఖ, 15-22 జహూర్ 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِلّٰہِ مَا فِی السَّمٰوٰتِ وَمَا فِی الۡاَرۡضِ ؕ یَغۡفِرُ لِمَنۡ یَّشَآءُ وَیُعَذِّبُ مَنۡ یَّشَآءُ ؕ وَاللّٰہُ غَفُوۡرٌ رَّحِیۡمٌ ۝

“ఆకాశములందున్న దంతయు, భూమినందున్న దంతయు అల్లాహ్‌దే. తాను కోరిన వాడిని అతడు క్షమించును. తాను కోరిన వాడిని అతడు శిక్షించును. అల్లాహ్ సర్వ వర ప్రదాత, పరమ కారుణ్య మూర్తి.” (ఆలే ఇమ్రాన్: 130)

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును తెలుసుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపధను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును తెలుసుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూస్తూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్ధింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పాప విమోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్ధమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నతను చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు.

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(

రెండవ ఉదాహరణ కూడ తెలుపుచున్నాను. మెసిడోనియా నుండి ఒక అహ్మదీ మిత్రుడు ఇలా వ్రాసెను, నా శ్రీమతి పేరు రజా, జల్సా సాలన జర్మనిలో పాల్గొన్నది. అంతకు పూర్వం ఆమె పరదాను పాటించేది కాదు, ఆమె నాకు ఉత్తరం వ్రాసింది. స్త్రీలలో ప్రసంగం వినిన తరువాత నేను పరదాను పాటించడం ప్రారంభించాను, నేటికి కూడ పాటిస్తున్నాను. మరియు జమాఅత్‌లో స్థిరకాలం ఉంటాను అందుకు మీకు ఋణపడి వుంటాను, అంతేగాక అల్లాహ్ అనుగ్రహం వలన విశ్వాసం కూడ పటిష్టదశలలో ఉన్నది. ఇలా నూతన అహ్మదీయులు, మరియు ఇస్లాం విద్య నుండి అనాగరికంగా ఉన్న వారందరు అహ్మదియ్యత్‌ను స్వీకరించడంతో అల్లాహ్ అనుగ్రహం వలన స్వచ్ఛమైన ఇస్లాం విద్యపై ఆచరించుటకు ప్రయత్నం చేస్తారు. అందుకోసమే మన పిల్లలు, యువతులు, స్త్రీలు మనకు ఉన్నటువంటి ఇస్లామీయ సిద్ధాంతాలను తప్పక పాటించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఏ వ్యవహారాలను నిర్వర్తించాలని అల్లాహ్ ఆదేశించాడో వాటిన్నంటిని నెరవేర్చడం తప్పనిసరి, అందులో ఒక ప్రధానమైన అంశం పరదా.

అల్లాహ్ తాలా ఏ విధంగా తన నిదర్శనములను చూపిస్తున్నాడు, ఏ విధంగా స్వప్నముల ద్వారా మార్గదర్శనం చేస్తున్నాడు ఏ విధంగా వ్యతిరేకుల వ్యతిరేకతను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.సం)ను స్వీకరించిన వారు విజ్ఞానం సాహిత్యంలో అభివృద్ది చెందుతున్నారు. ఏ విధంగా వారి ఆచరణలో ఉన్నత మార్పులు సంభవిస్తున్నాయి అనే సంఘటనలు నా నివేదికలలో నేను పరిశీలించినచో అనన్య సంఘటనలలో ఇవి కొన్ని మాత్రమే, ఇవన్నియు మానవుని ప్రయత్నం వలన సాధ్యమేనా? కాదు వాస్తవానికి ఈ విషయాలన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.సం) గారి నిదర్శనంలో అల్లాహ్ యొక్క సహాయ సహకారములు తెల్పుచున్నవి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.సం) గారి సత్యతకు నిదర్శనమిస్తున్నవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భవిష్యవాణీల ప్రకారం చివరి కాలపు ఇమాం ప్రత్యక్షమవడంతో అతని సత్యాన్ని నిరూపించి ఆం హజ్రత్ సల్లలైహు అలైహి వసల్లం స్థాపించిన ధర్మపు గొప్పతనాన్ని నిరూపించుచున్నవి. అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ధర్మము కొరకు అన్వేషించే వారికి మార్గమును చూపుతు నేడు కూడ దేవుడి అస్థిత్వాన్ని అవగాహన, అర్థం చేసుకొను అవకాశం కల్పించుచున్నవి. దేవుడు ఎక్కడ ఉన్నాడని? అసలు ఉన్నాడా? లేడా? అని ప్రజలు ప్రశ్నించుచున్నారు, సత్యవంతులు, సత్యపురుషులు దేవుడున్నాడని నిరూపిస్తారు, కాని ముసల్మానులు అనబడే వారిపట్ల ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం భవిష్యవాణి ఉన్నప్పటికి దానిని విశ్వసించరు, వారి పేరు గాంచిన పండితుల మాటలు విని నిజాయితిని స్వీకరించుటకు భయపడుతున్నారు, ఒక క్రైస్తవుడికి, ఒక హేతువాదికి, ఒక హిందువుకు కూడ ఈ ఇస్లాం నిజమైనది, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం అంతిమ దైవ ప్రవక్త అనే అవగాహన కల్గినప్పటికి వీరు ముసల్మానులై యుండి అల్లాహ్‌ను మార్గదర్శకుడిగా చేసుకోవడం బదులు, అతనిని సన్మార్గం యాచించే బదులు, అధిక జనులు ఈ కాలపు అరాచకానికి మూలకారకులు అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైవసల్లం తెల్పిన పండితులను మార్గము చూపమని కోరుచున్నారు, కావున మనము నూతన అహ్మదీయుల సంఘటనలను ఆలకించి మనకోసం, మరియు వారికోసం విశ్వాస వృద్ధికి ప్రార్థన చేస్తూ ముస్లిం సమాజానికి కూడ తెలివి తేటలు ప్రసాదించాలని మరియు ఈ కాలపు ఇమాంను విశ్వసించి వారి ప్రాపంచిక, పరలోక జీవితాన్ని కాపాడుకొను వారలను చేయుమని ప్రార్థించవలెను.

నేటికాలంలో ముస్లిం సమాజం పరిస్థితి చాలా దయనీయంగా నున్నది, నాయకులు ప్రజలపై దాడులు చేస్తున్నారు, ప్రజలు, న్యాయం, సన్మార్గాం లభించిక పోవడంతో నాయకులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు, ప్రతి స్వార్థపరుడు నాయకుడై తన గ్రూపును తయారు చేసుకొని కూర్చున్నాడు, అనేక తెగలు ఒకరి తలలను మరొకరు వధించుకొనుటకు సిద్ధమైనవి, గతంలో షీఆ, సున్ని తెగల అరాచాకాలను ప్రభుత్వాలు అణిచివేసి శాంతి భద్రతలను కాపాడేవారు. కాని నేడు ప్రభుత్వాలే తెగలవారి అరాచకాలను సృష్టిస్తూ దాడులు చేస్తున్నాయి, ఇరాక్, సీరియా, లీబియా దేశాల పరిస్థితి గతం కంటే దుర్లభంగా మారాయి, నేడు సౌదిఅరబ్ మరియు యమన్ దేశాల పరిస్థితులు కూడ దిగజారుచున్నవి, సౌదిఅరబ్ యమన్‌కు సహాయం అందించే నేపంతో యుద్ధంలో భాగస్వామి అయినది, పరిస్థితులు హద్దులు దాటి పోయాయి, నేడు ఈ దేశాలు ఎక్కడకు వెళ్ళి నిలకడగా నిలుస్తాయి అనేది తెలియదు, ఈ యుద్ధం వ్యాప్తి చెందే అవకాశాలు కూడ గలవు, క్షుద్రశక్తులు ఏ విధంగా నైతె ముసల్మానులను బలహీనపర్చాలనుకుంటున్నాయో అందులో అవి విజయం సాదిస్తున్నాయి, గతంలో ప్రత్యక్షంగా పోరాటాలు జరుగేవి. నేడు ప్రత్యక్ష పోరాటాలకు బదులు పరస్పరం పోరాటాలను నిర్వహించి తమ లక్ష్యాన్ని సాధించుకొంటున్నాయి, కాని ముస్లిం దేశాలకు ఏమి జరుగుచున్నదనేది ఇప్పటికి అర్థం కావడంలేదు, ఇలా ఎందుకు జరుగుతుందని ఆలోచించరు, చివరికి ఫలితం ఎలా ఉంటుంది అనేది కూడ తెలియదు, కనీసం అల్లాహ్ యొక్క చివరి ప్రవక్తను విశ్వసించే వారిలో ఈ అరాచక శక్తులు ఎలా ఉద్భవించాయి అనే విషయాన్ని కూడ ఆలోచించడంలేదు, అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్న తరువాత ఎందుకు ఇలా ప్రతిరోజు దిగజారుచున్నారని గుర్తించడం లేదు, సుమారు ముస్లిం దేశాలన్ని దిగజారినవి, ఈ దుస్థితి నుండి భయటపడి మరల ఉన్నత శిఖరాన్ని అధిరోహించే మార్గం కేవలం ఎవరైతే పూర్వీకులతో నేటి వారిని సమాంతరం చేయుటకు వచ్చిన ఈ కాలపు మసీహ్ మౌవూద్‌ను, విశ్వసించడమే అని అల్లాహ్ తెల్పినాడు, తెగల పోరాటాలను వీడి ఒక సమాజంగా మారి ఇమాం మహ్దీ హస్తములపై ఏకం కండి. అల్లాహ్ తాలా మనకు ఈ అవకాశంను ఇచ్చుగాకా! ఇందుకోసం మనము చాలా ప్రార్థనలు చేయాలి, అల్లాహ్ తాలా మనకు ప్రార్థించే అవకాశాన్ని కల్పించి వాటిని స్వీకరించుగాకా! అమీన్.

జుమ నమాజు తదుపరి నేను రేండు అంత్యక్రియ నమాజులు చదివించెదను, మొదటి ప్రత్యక్ష్య అంత్యక్రియ నమాజు గౌయిన్తిసార్ అహ్మద్ అయాజ్ గారు తండ్రి డాll ఇఫ్తిఖార్ అహ్మద్ అయాజ్ గారిది. 28 మార్చి 2015 వ తేదిన 50 సంll వయస్సులో బోస్టాన్ అమెరికాలో మృతి చెందిరి. డాll ఇఫ్తిఖార్ అయాజ్ గారు ఇలా వ్రాసిరి గౌll ఇన్తిసార్ గారు తంజానియాలో జన్మించిరి, వీరు మౌలాన అబుల్ అతా జాలందరి ఖాలిదే అహ్మదియ్యత్ గారి మరియు ముఖ్తార్ అహ్మద్ అయాజ్ గారి మనవడు. సద్గుణవంతుడు ఖురాన్ మజీద్ పారాయణం చేయువారు. తహజ్జుద్ సల్పేవారు, లండన్ యునివర్సిటిలో కెమికల్ ఇంజనీర్‌లో బి.యస్.సి, తదుపరికి ఇన్‌ఫర్‌మేషన్ టెక్నలేజిలో మాస్టర్ చేసెను. జమాఅత్ మరియు ఖిలాఫత్ వ్యవస్థ పట్ల పూర్తి వినయ విధేయత కల్గియుండేవారు, త్వాలు ప్రాంతంలో ఖుద్దాముల్ అహ్మదియ్య ప్రథమ అధ్యక్షులుగా కూడ సేవలు అందించిరి. లండన్‌లో కూడ అత్ఫాలుల్ అహ్మదియ్యకు ప్రథమ సెక్రెటరిగా నియమితులైరి. చాలా కాలం వరకు తమ ప్రాంతంలో ఆర్థిక సెక్రెటరిగా కూడ సేవలందించిరి. మంచి ప్రచార కర్త, వారి ద్వారా చాలా మంది బైతు చేయడం జరిగినది, క్రమం తప్పకుండ చందాలు చెల్లించేవారు, గత 3 సంll నుండి తన వృత్తిలో నైపుణ్యత కొరకు అమెరికాలో నివాసం ఉండిరి, అచటనే అనారోగ్యము చెందిరి, డాక్టర్లు అసాధ్యమని తెల్పిరి, వారి ఊపిరితిత్తులు, మరియు కాలేయం చెడిపోయినట్లుగా తెల్పిరి, మొత్తమునకు ఒక తండ్రిగా, ఒక సోదరునిగా, ఒక కుమారునిగా, ఒకరి భర్త గా ఆదర్శముగా నిలిచిరి. వారి కుమారుని పెంపకంలో చాలా శ్రద్ధ వహించెవారు, వారు వారి తల్లిదండ్రులను, సోదరిమనులను, వారి శ్రీమతిని మరియు 9 సంll కుమారున్ని విడిచి వెళ్ళిరి, వీరు గౌll అతావుల్ ముజీబ్ రాషిద్ గారి సోదరి కుమారుడు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుతు ఉన్నతమైన స్థాయిని అందించుగాకాక!

రెండవ అంత్యక్రియ ప్రార్థన చిll వసీమ్ అహ్మద్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ విధ్యార్థిది, 25 మార్చి 2015 తేదిన బియాస్ నదిలో మునిగి మృతిచెందిరి, నాలుగు రోజులు నిర్విరామముగా ప్రయత్నించి అన్వేషించిన తరువాత మునిగిన స్థలం నుండి సుమారు రెండు కిలోమిటర్ల దూరంలో స్వర్గీయుని పార్దివ దేహం లభించినది, స్వర్గియుని శరీరంపై ఎలాంటి మరకలు లెకుండెను, పార్దివ దేహం ఉబ్బలేదు కాగా ఎలాంటి దుర్వాసన కూడ లేకుండెను. పోస్టుమార్టం, చట్టపరమైన చర్యల అనంతరం అంబులెన్స్ ద్వారా పార్ధివ దేహాన్ని ఖాదియాన్ తీసుకరాగా జుహర్ ప్రార్థన కంటే ముందు అక్కడే నేటికి రెండు రోజుల క్రితం అంత్యక్రియ ప్రార్థన చదువబడెను. తదుపరి బహిష్తి మఖ్బరాహ్‌లో సమాధి చేయనైనది.

తెలంగాణ రాష్ట్రానకు చెందిన ఈ స్వర్గీయుడు 23 ఆగస్టు 1995లో జన్మించిరి, జన్మత; అహ్మదీయులు. వీరి తాత దేషి బాషుమియా గారు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) హయాంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సాలాం అనుచరులు హజ్రత్ సేర్ హసన్ అహ్మద్ అహ్మది (రజి) గారి ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహంను పొందిరి, చిll కీ.శే. వసీం అహ్మద్ తమను తాము అంకితము చేసి 2013 సంll లో విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్ వచ్చిరి. అల్లాహ్ కృపానుసారంగా మంచిగా చదువే, తెలివైన విధ్యార్థులలో పరిగణించబడెవారు, నిత్యం చిరునవ్వుతో ఉండేవారు, సేవా గుణం కల్గి యుండిరి, వీరి తండ్రి గతంలోనే మృతి చెందిరి, వీరు వేసవి సెలువులలో స్వగృహము వచ్చినచో అహ్మదియేతర అబ్బాయిలతో సమయం గడుపే వారు. వీరిని ఎక్కడ వారు చెడగొట్టుదురని వారి తల్లి ఆందోళన చెందగా, వసీమ్ అహ్మద్ తన తల్లికి ఇట్లు సమాధానం ఇచ్చెను. ఇప్పుడు నేను ఖాదియాన్‌లో ఒక సంవత్సరము చదివి వచ్చాను కావున నేను వారికి జమాఅత్ ప్రచారం చేయుచున్నాను. నా వయస్సులైనందున వారు నా మాట వింటున్నారు, వారు అహ్మదియ్యత్ స్వీకరించె అనుగ్రహము పొందుటకు మీరు దుఆ చేయగలరు, మేము తహజ్జుద్ కొరకు నిద్రలేపుటకు వెళ్ళినప్పుడు ఎల్లప్పుడు ముందుగానే లేచి నమాజ్ చదువుటను మేము చూసితివిమని సహ విధ్యార్థులు తెల్పిరి. సదా చిరునవ్వుతో సంభాషించేవారు, కీ.శే. తన వెనుక అనారోగ్యముతో బలహీనపడిన తన తల్లి అమ్తుల్ అఫీజ్ గారిని, ఇద్దరు సోదరులను వీడిరి. వీరిలో ఒకరు జీవింతాకితులు ముఅల్లిముగా సేవ చేయుచున్నారు. వీరికి ఇద్దరు సోదరీమనులు ఉన్నారు. అల్లాహ్ కీ.శే. స్థాయిని పెంచుగాకా! వీరి తల్లి ఇతర బందువులకు సహనము దైర్యము అందించుగాకా! (ఆమీన్)

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ జర్మని జల్సా సాలానా (వార్షిక సభ) అల్లాహ్ తఆలా అనుగ్రమములతో విజయవంతంగా ముగిసినది. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలలా అనుగ్రహము వలన జల్సాలో 40వేలకు పైగా పాల్గొన్నారు. ఈ అభివృద్ధిని మనం ప్రతి సంవత్సరము చూస్తూనే ఉన్నాము. మన ప్రయత్నాలకు, మన పనులకు మించిన ప్రతిఫలములు కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక కరుణతోనే చేకూరుతాయి.

ఈ సంవత్సరము వారు ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమములో పదకొండు వందల డెబై తొమ్మిది (1179) మంది పాల్గొన్నారు. అందులో జర్మనికి చెందిన వారు 502 కాగా, యురేపియన్ దేశాలకు చెందిన ఇతరులు 341 మంది. అదే విధముగా అరబ్ దేశాలకు చెందిన వారు 157 మంది కాగా, ఆసియా దేశాలకు చెందిన వారు 104 మంది, ఆఫ్రికా దేశాలకు చెందిన వారు 75 మంది పాల్గొన్నారు. ఆ విధముగా ఆ కార్యక్రమములో మొత్తం 67 జాతులకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

" ఈ ప్రసంగంలో కేవలం నేటి సమస్యలను గూర్చి మాత్రమే ప్రస్తావించడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. గతంలో అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై మాట్లాడడం జరిగింది. కాని వారి మాటలలో ఎలాంటి ప్రభావం లేకుండెను. వారు మాట్లాడిన విషయాలు సాధారణమైన అంశాలు. కాని ఖలీఫా గారి ప్రసంగం వారి ప్రసంగాలకు పూర్తి భిన్నముగా వాస్తవాలను కల్గి యున్నది. ఖలీఫా గారు నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వాస్తవ విషయాలను గూర్చి తెలుపడం జరిగింది.

ఈ బైఅత్ చేసిన వారి విధేయత, విశ్వాసము, నమ్మకమును అల్లాహ్ తఆలా మరింత పెంచుగాక! మనలోని ప్రతి ఒక్కరు కూడ జల్స శుభముల నుండి లబ్ది పొందేటట్లు చేయుగాక! మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులుగా చేయుగాక!

అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా పెద్ద సంఖ్యలో జమాఅత్ పరిచయం అయినది. అల్లాహ్ తఆలా అన్ని విధాలా శుభదాయకము చేయుగాక!

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 **జులై** 2019 ( 12 వఫా 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ జర్మని జల్సా సాలానా (వార్షిక సభ) అల్లాహ్ తఆలా అనుగ్రమములతో విజయవంతంగా ముగిసినది. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలలా అనుగ్రహము వలన జల్సాలో 40వేలకు పైగా పాల్గొన్నారు. ఈ అభివృద్ధిని మనం ప్రతి సంవత్సరము చూస్తూనే ఉన్నాము. మన ప్రయత్నాలకు, మన పనులకు మించిన ప్రతిఫలములు కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక కరుణతోనే చేకూరుతాయి. కావున మనము అల్లాహ్ తాలాకు అధికముగా కృతజ్ఞతలు తెలుపుచు మన ప్రయత్నములను గతంలో కన్న ఎక్కువగా పెంచుకోవాల్సిన అవసరమున్నది. తద్వారా అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహములు కూడ పెరుగును.

అసాధారణ వాతావరణము, ప్రభావమును మేము తిలకించినామని జల్సాలో పాల్గొన్న వందలాది జమాఅతేతర, ముస్లిమేతర అతిథులు అభిప్రాయపడిరి. జమాఅత్ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూనే ఉంటారు. కాని ఏ విధముగా సేవకులందరు, పిల్లలు, బాలికలు సేవలందిస్తున్నారు, ఇంత పెద్ద సంఖ్యలో ఏకమైనప్పటికి ఎలాంటి గొడవలు, తగువులాటలు లేకుండా ఇన్ని రోజులు ఎలా ఉండగలుగుచున్నారు? అని తమ తమ అభిప్రాయాలను వ్యక్తపర్చారు. ముస్లిమేతరులు ఈ వాతవరణాన్ని అసాధరణమైన వాతవరణముగా, అద్భుత ఘట్టంగా అభిప్రాయ పడ్డారు. మరి కొందరు ఈ జల్సాను ఒక మహిమగా చూశారు. కనుక మన జల్సా మన శిక్షణతో పాటు ప్రచారమునకు కూడ ఒక గొప్ప సాధనముగా ఉపయోగపడుతుంది. ఇందుకు మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుటలో ముందడుగు వేయాలని ఇది సూచించుచున్నది. ఈ వాతావరణము మనకు తాత్కాలికమైనది కాకూడదు. మన జీవితములోని ప్రతి క్షణము ఇస్లాం అందమైన బోధనలక ఆదర్శం కావలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన ఉద్దేశమును మనం అనుక్షణం పూర్తి చేయు వారలము కావలెను.

జల్సా ముగిసిన తరువాత నేను సాధారణముగా జల్సాలో పాల్గొన్న అతిథుల అభిప్రాయాలను, జల్సా ఏర్పాట్లను గూర్చి చర్చిస్తుంటాను. కావున నేడు కూడ నేను ఆ పరంపరనే కొనసాగించెదను. అంతకు ముందు నేను జల్సాను విజయవంతం చేయుటకు రాత్రింభవళ్ళు కష్టపడిన సేవకులందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ప్రస్తుతం ఆ ప్రాంతమంతయు ఖాళి చేయడం జరుగుతుంది కావున నేటికి కూడ వారు అక్కడ ఖాళి చేయు పనిలోనే నిమగ్నమై ఉన్నారు.

నేను ముందుగా తెల్పినట్లుగా ఇక్కడ కూడ మరియు ప్రపంచములో ఉన్నటువంటి పెద్ద పెద్ద జమాఅత్‌లలో నిర్వహించబడే జల్సా కార్యక్రమాలలో సేవలందించు వారు తమ తమ స్వీయ పనులను, ప్రయోజనాలను వీడి, జల్సా పనులలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు ఆతిథ్యమందించు సేవలకు మాత్రమే తమ సమయాన్ని పూర్తిగా కేటాయించుటను మనము చూస్తున్నాము. అల్లాహ్ తఆలా కృపానుసారము జర్మని జమాఅత్ విధేయత, విశ్వసనీయతలో చాలా ముందుండడమే కాక, కొన్ని త్యాగాలలో ఇతర జమాఅత్‌ల కంటే చాలా ముందంజలో వున్నది. ఒకవేళ ఎక్కడైన ఏదైన లోపం కనిపించినచో అది పదవి దారులు పని తీసుకొనుటలో చూపిన నిర్లక్ష్యం, ఆ పని పట్ల పూర్తి అవగాహన లేకపోవడం, లేదా వారు సరిగా పని చేయకపోవడం వలనే అని చెప్పవచ్చును. వాస్తవానికి జమాఅత్ సభ్యులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉంటారు. ప్రాణాలను, ధనమును, సమయాన్ని త్యాగము చేయుటకు ముందంజలో ఉంటారు. అల్లాహ్ తఆలా వారి విధేయత, విశ్వసనీయతను మరింత పెంచుగాక!

ఈ సారి పాల్గొను వారి సంఖ్య పెరిగినందున నిర్వహకులకు, అమీర్ గారికి కూడ మన స్వంత సభా ప్రాంగణము వుండాలనే ఆలోచన కలిగినది. గతంలో కూడ వారికి ఈ ఆలోచన కల్గింది, గత కొన్ని సంవత్సరాలుగా నేను వారికి ఇటువైపు శ్రద్ధ కల్పించుతూ వచ్చాను. మాకు కూడ ఒక పెద్ద జల్సా ప్రాంగణం కావలెనను ఆలోచన ఈ సంవత్సరం అమీర్ గారికి, జాతీయ స్థాయి కార్య నిర్వాహకులకు కల్గింది. ఈ సంవత్సరము పార్కింగ్ విషయంలో సమస్య ఎదురైనది. ఫలితముగా ట్రాఫిక్ సమస్యలు కూడ తలెత్తాయి. కొన్ని సందర్భాలలో ప్రజలు జల్సా

ప్రాంగణములోకి చేరుకున్నప్పటికి సమయానికి జల్సాలో పాల్గొనలేక పోయారు. ఇలాంటి పరిస్థితులలో ట్రాఫిక్ అధికమై, నిర్వాహణలో లోపం తలెత్తినప్పుడు సమస్య ఇంకా జటిలంగా మారును. కొద్దిగా క్రమశిక్షణ తప్పింది. ఇది కూడ సాధరణమే, ఇలా జరుగుతూ ఉంటుంది. ఆలస్యము అయినందున, సమయానికి జల్సాలో పాల్గొనలేక పోయినందున అతిథులు కోపాన్ని కూడ ప్రదర్శించారు. పార్కింగ్ మరియు ట్రాఫిక్ శాఖలో సేవలందించు సేవకులు కూడ చాలా వరకు సమస్యను ఎదుర్కొన్నారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఎం.టి.ఏ ఫోన్ ద్వారా సౌకర్యము ఉన్నందున అతిథులు ఫోన్‌లోనే ప్రసంగాలను విన్నారు. ఇతర కార్యక్రమాలను కూడ వీక్షించారు. జల్సాలో ఏర్పడిన ఈ అవాంఛనీయ సమస్యలు తమకొక విశాలమైన జల్సా ప్రాంగణము కావాలని శ్రద్ధ కల్పించుచున్నది. అంతేగాకా జల్సా తేదీలను కూడ ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించుకోవాలి. తమకు ఇష్టము వచ్చినట్లు నిర్వహించు కోవడం సరికాదు. ఈ సంవత్సరము జల్సా ప్రాంగణమును కూడ వారు పూర్తిగా చివరి రోజులలో అనుమతించడం జరిగింది. ఈ అంశాలన్ని జల్సాను సజావుగా నిర్వహించుకోవడం కోసం తమకంటూ ఒక స్వంత జల్సా ప్రాంగణము ఉండాలని విషయాన్ని చూసిస్తున్నాయి. అయితే తామొక స్థలమును చూచినాము, ఆ స్థలము చాలా బాగుందని, దానిని కొనగోలు చేయుటకు ప్రయత్నించు చున్నామని అమీర్ గారు తెలిపినారు. అల్లాహ్ తఆలా దృష్టిలో అది మంచిదైనచో దానిని కొనుగోలు చేయుటకు, తీసుకొనుటకు కూడ ఏర్పాట్లు చేయుగాక! అడ్డంకులను తొలగించుగాక! జర్మని జమాఅత్ సభ్యుల స్వచ్ఛతను, విధేయతను, త్యాగాలను చూసినచో ఒకవేళ వారు తల పెట్టు కార్యక్రమములో ఏదేని ఆర్థిక సహాయము కావలసి యున్నచో ఇన్శా అల్లాహ్ జమాఅత్ సభ్యులు త్యాగాలు చేస్తూ వారికి సహకరించగలరని నేను విశ్వసిస్తున్నాను. అల్లాహ్ తాలా వారి శక్తి సామర్థ్యాలను కూడ పెంచుగాక!.

నేను జల్సా చివరి రోజు ప్రసంగములో తెల్పినట్లుగా జర్మని జల్సా కూడ అంతర్జాతీయ స్థాయికెదిగినది. గతంలో యురోపియన్ దేశస్థులకే జర్మని జల్సాలో పాల్గొనుటకు అవకాశం సౌకర్యములు లభించేవి. కాని నేడు ఆఫ్రికా మరియు ఆసియా దేశాల ప్రజలు కూడ సులువుగా, సౌకర్యవంతముగా జల్సాలో పాల్గొనుచున్నారు. ఎంతో తేలికగా వీజాలు లభిస్తున్నాయి. ఈ కారణం చేత కూడ జర్మనిలో కూడ సభా ప్రాంగణము, ఇతర ఏర్పాట్లు కూడ మరింత విశాల దృక్పథంతో నిర్వహించవలసి యున్నది.

సేవకులను కృతజ్ఞతలు తెల్పిన తరువాత, జల్సా నిర్వాహణకు చెందిన ఈ ముఖ్యాంశాలను ప్రస్తావించిన తరువాత ఇప్పుడు నేనే జల్సాలో పాల్గొన్న అతిథుల అభిప్రాయాలను మీ ముందు ప్రస్తావించెదను. కేవలం సేవకులే కాకుండా జల్సాలో పాల్గొను ప్రతి జమాఅత్ సభ్యుడు తమ నడవడిక ద్వారా, సుగుణాల ద్వారా ఇస్లాం ప్రచారమును మౌనంగానే నిర్వహిస్తున్నారని అనేకులు తమ అభిప్రాయాలను వ్యక్తపర్చారు. జల్సా రోజులలో అనగా శనివారం రోజున అక్కడ ముస్లిమేతరులకు, అహ్మదీయేతరుల కొరకు ఒక ప్రత్యేక కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. ఆ కార్యక్రమములో నా ఉపన్యాసం ఉంటుంది. అన్నింటికన్న ముందు నేను ఆ కార్యక్రమములో పాల్గొన్న వారి అభిప్రాయాలను తెలియపర్చెదను. ఈ కార్యక్రమములో నా ఉపన్యాసం తరువాత ప్రచార కార్యక్రమము, అవగాహన సదుస్సు వంటి వాటిని అక్కడి ప్రాంతీయ నిర్వాహకులు నిర్వహిస్తుంటారు.

ఈ సంవత్సరము వారు ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమములో పదకొండు వందల డెబై తొమ్మిది (1179) మంది పాల్గొన్నారు. అందులో జర్మనికి చెందిన వారు 502 కాగా, యురేపియన్ దేశాలకు చెందిన ఇతరులు 341 మంది. అదే విధముగా అరబ్ దేశాలకు చెందిన వారు 157 మంది కాగా, ఆసియా దేశాలకు చెందిన వారు 104 మంది, ఆఫ్రికా దేశాలకు చెందిన వారు 75 మంది పాల్గొన్నారు. ఆ విధముగా ఆ కార్యక్రమములో మొత్తం 67 జాతులకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఆ అతిథులలో మొదటి వారు శ్రీ Hans Oliver హేంజూ వజు ఫ్రంక్‌ఫర్ట్ గారు, వీరు ఒక లా ఫర్మ్‌లో సీనియర్ పార్ట్‌నర్. ఈ విధముగా చూసినచో వారు ఒక న్యాయవాది. వారు ప్రచార కార్యక్రమములో పాల్గొని నా ఉపన్యాసంను విన్న తరువాత తమ అభిప్రాయములను వెల్లడించుచు ఇట్లనిరి. జమాఅత్ అహ్మదియ్య ఖలీఫా గారి ఉపన్యాసం నన్ను ఎంతగానో ఉత్సాహ వంతున్ని, ఆశ్చర్యకుడిని చేసింది. సాధారణముగా క్రమముగా రోజు వారీ పనులను నిర్వహిస్తునే రాబోవు ప్రమాదాలను, యుద్ధములను గుర్తించుట చాలా గొప్ప విషయము. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ భవిష్యత్తు ప్రమాదాలను సరిగ్గా అంచనా వేయడమే కాక ప్రపంచాన్ని కూడ వాటినుండి హెచ్చరిస్తున్నారు. అదే విధముగా పౌరసత్వం విషయమును ప్రస్తావించుతూ అవి ప్రభుత్వాల సామాజిక, ఆర్థిక రంగాలపై ప్రభావాన్ని చూపుతాయని తెల్పినారు. ఇది వాస్తవం. మరల వారిట్లనిరి. ఒక న్యాయవాదిగా నేను ఈ అంశమును నా మిత్రులకు కూడ తెలియ జేయుదును. ఇరు పక్షాల ప్రయోజనాలను కూడ వారికి వివరిస్తాను. సాధారణముగా ఈ దేశాలలో వలసవాదుల వలన జరిగే నష్టాన్ని గూర్చియే ప్రచారం చేయడం జరుగుతుంది కాని వారి వలన దేశానికి చేకూరు లబ్ధిని, జాతులకు, ప్రాంతాలకు చేకూరు ప్రయోజనాలను గూర్చి ఏ మాత్రం ప్రచారం చేయరు. వాస్తవానికి ఇది చాలా ముఖ్యమైన అంశం.

ఆ తరువాత లుఫ్తాన్సా ప్రాంతీయురాలైన వేరినా లుడ్‌విగ్ గారు విమాన శాఖలోని ఐ.టి డిపార్ట్‌మెంట్‌లో అనుభవజ్ఞురాలు. వారిట్లనిరి. " ఇతర నాయకులు కూడ ప్రసంగాలు చేస్తారు, ప్రపంచానికి ఎదురయ్యే ప్రమాదాల నుండి కాపాడుకొనుటకు తగు ముందు జాగ్రతలను కూడ సూచిస్తుంటారు, ప్రపంచ శాంతి కోసం ప్రసంగాలు చేయడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని అని నేను ప్రసంగం వింటూ ఆలోచించాను. కాని అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా గారి ప్రసంగంలో ఏదో తెలియని శక్తి గలదు. ఈ శక్తిని నేను ఎక్కడ చూడలేదు. అంతేగాకుండా ఎంతో పరిశోదన తరువాత ఈ అంశాన్ని గూర్చి ప్రసంగించారని అర్థమవుతుంది. తద్వారా వారి ఆవేదన కూడ అర్థమవుతుంది. ఒకవేళ వారికి ఆవేదన లేనిచో వారు ఇంత స్పష్టముగా పరిశోదనల ఆధారముగా ప్రసంగించేవారు కారు. కేవలం ధార్మిక పరంగా కాకుండా సామాజిక, ఆర్థిక వ్యవస్థలను ఆధారము చేసుకొని ప్రపంచ శాంతి నెలకొల్పుటకు ముఖ్యముగా దైవభీతి అవసరమని ప్రపంచ నాయకులందరికి ఎంతో స్పష్టముగా విడమర్చి తెల్పినారు. నిస్వార్థముగా చర్యలు చేపట్టనిచో అణు యుద్ధ భారీ వినాశనమునకు మనమే బాధ్యులగుదుమని హెచ్చరించారు. ఎంత స్పష్టముగా సందేశము ఇచ్చినారనగా అనాయను వీడి ఆలోచించినచో మానవ రోమాలు జడుసుకొనుటకు ఈ హెచ్చరిక నా దృష్టిలో సరిపోవును. నిర్ణయాలు తీసుకునే వారికి ఈ సందేశము అందించవలెను. మానవ విశాల ప్రగతి కొరకు ఈ సందేశమును అంతర్జాతీయ స్థాయిలో అర్థము చేసుకొనుట ఎంతో అవసరం.

ఆ తరువాత మిస్టర్ కలాజే మరియు శ్రీమతి హైదే గార్లు భార్య భర్తలు. వీరిద్దరు జర్మనికి చెందినవారు. వారట్లనిరి. ఇక్కడి రావడానికి ముందు మేము ఎంతో భయాందోళనకు గురైనాము. జమాఅత్ అహ్మదియ్యతో అనేక సంవత్సరాలుగా పరిచయం ఉన్నప్పటికి జల్సాలో పాల్గొనుటకు వస్తున్నప్పుడు ఇస్లాంను గూర్చి ముస్లింలను గూర్చి మీడియాలో వచ్చిన కథనాల వలన మాకు ప్రాణ భయం కల్గుచుండెను. ఈ కారణం చేతనే ఈ రోజు ఈ కార్యక్రమానికి హాజరవుచున్నప్పుడు కూడ అక్కడ ఎలాంటి సమూహం ఉంటుందో అని భయమేసింది. కాని ఇక్కడికి చేరుకున్నాక మా భార్యభర్తలకు చాలా మనశ్శాంతి కల్గింది. ఈ సమూహంలో ఎంత అనుబంధము ఉన్నదనగా ఒక విధముగా మేము మా సమాజీకులలోనే ఉన్నాము అనే భావన కల్గింది అని తెల్పినారు. నా ఉపన్యాసం తరువాత వారి శ్రీమతి గారిట్లనిరి. నేను నా కళ్ళతో యుద్ధ దుష్పరిణామాలను చూశాను. (వీరు రెండవ ప్రపంచ యుద్ధమును గూర్చి మాట్లాడుతున్నారు). అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా ఏ భయంకర పరిస్థితిని గూర్చి ముందుగానే వివరించడం జరిగిందో, వివరిస్తున్నారో నా లాంటి వారికి అనగా ప్రపంచ యుద్ధాలను చూసిన వారికి ఆ ఆవేదభరితమైన వారి హెచ్చరికలు ఎంతో ప్రభావిత వంతముగా ఉంటాయి. అందుకే మేము వారి ప్రసంగపు ప్రతి పదంతో ఏకీభవిస్తున్నాము. నేటి నవతరం కూడ ఈ విషయాన్ని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలని కోరుకుంటున్నాము.

వారి భర్త తమ అభిప్రాయమును వ్యక్తపర్చుతూ ఇట్లనిరి. “ వారు ఆ ప్రమాదపు ఘంటికలను గూర్చి హెచ్చరించారు కాని ఏ ఒక్కరి పేరును ప్రస్తావించలేదు. వారి ప్రసంగంలో ఎవరో ఒకరికి మాత్రమే దోషాన్ని అంటగట్టి నట్లు ఎక్కడ కనిపించలేదు. వారు చేయు హెచ్చరికలు కూడ ఎంతో సత్యమైనవి. వాటిలో వీరి స్వార్థం గాని స్వీయ ప్రయోజనాలు గాని ఎక్కడ కనిపించలేదు. ఎక్కడ కూడ తమ ప్రయోనమును గూర్చి ఒక్క పదాన్ని కూడ ఉచ్చరించలేదు. ఒక ఆధ్యాత్మికవేత్త, ధర్మకర్త స్థాయి ఈ విధముగానే ఉంటుంది. ఈ ప్రసంగం విన్న తరువాత అహ్మదియ్య జమాఅత్ వారికి ప్రపంచ క్షేమం గూర్చి ఎంతో బాధ ఉన్నదనే విషయాన్ని గ్రహించాను.

ఆ తరువాత మిష్టర్ నోబర్ట్ వాగినర్ పౌరసత్వ శాఖకు చెందినవారు. తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. “ నేను జల్సాలో పాల్గొనడం ఇది మొదటి సారి కాదు, ఒక న్యాయవాదిగా అహ్మదీయుల వాజ్యములను వాదించునప్పుడు అనేక విషయములను గూర్చి తెలుస్తూనే ఉంటుంది. వీరు అహ్మదీయులకు పౌరసత్వం కల్పించే విషయంలో వాదనలు చేస్తుంటారు. కాని అహ్మదియ్యజమాఅత్ ఖలీఫా గారి ప్రసంగం పూర్తిగా నూతనాంశములను కల్గి యున్నది. క్రొత్త విషయాలను గూర్చి చర్చించడం జరిగింది. నేను నా అభిప్రాయాన్ని వ్యక్త పర్చుతున్నప్పటికి నేను తెల్పుచున్న విషయాలు వెను వెంటనే చూపిన ప్రభావితాలు. వారి ప్రసంగంలో నా న్యాయవృత్తికి సంబంధించిన ఎన్నో విషయాలు, సూచనలు కూడ గలవు. వీటిని నేను ఇంటికి వెళ్ళిన తరువాత పరిశీలించి తగు విధముగా నిర్ణయం తీసుకొంటాను. వలస వాదులను గూర్చి, తమ ప్రాంతాలను వీడిన వారి సమస్యలను గూర్చి అహ్మదియ్య జమాఅత్ ఇమాం తెల్పిన విషయాల ద్వారా ఆశ్రయము కల్పించు దేశస్థులకు, వలసవాదుల మధ్య సమానత్వమును, గౌరవమును ఏర్పర్చుతుంది. సంఖ్యా పరంగా మరియు పదవి విరమణ వయస్సును ఆధారము చేసుకొని వారు జర్మని ప్రజల శక్తి సామర్థ్యాలను తెలియపర్చడం జరిగింది. ఫలితముగా వలస వాదులకు కూడ చాలా గౌరవం దక్కుతుంది. అంతేగాకుండా ఆశ్రయము కల్పించు దేశస్థుల హృదయాలలో కూడ వలస వాదుల పట్ల ఒక గౌరవం ఏర్పడును. నేను మరల తెల్పు విషయమేమనగా నా కోసం పౌరసత్వం కల్పించు న్యాయవాదుల కోసం వీరి ప్రసంగంలో నేర్చుకొనుటకు. మాకు ప్రయోజనం చేకూర్చు అనేక అంశాలు గలవు. ఈ విధముగా మరియు ప్రపంచీకులకు కూడ ఈ ప్రసంగం ఎంతో ప్రయోజనకరముగా నిలుచును.

మరల స్వీర్జలాండ్ నుండి లైలా గారు తమ అభిప్రాయమును వక్త్య పర్చుతు ఇలా తెల్పిరి. నేను ఒక సంస్థలో పని చేయుచున్నాను. మేము శాంతి సామసర్యములను వ్యాపింపజేయు కార్యక్రమములను చేపట్టుతాము. ఈ రోజు నేను విన్నటు వంటి ఈ ప్రసంగంలోని ప్రతి పదం శాంతిమయముగా ఉందని తెలియజేస్తున్నాను. నాకు ప్రతి పదంలో సహనం, మానవత్వ విలువలు కనిపించసాగాయి. ఆపై వారు ఒక అందమైన సమాజాన్ని రూపొందించుటకు సూచనలు చేశారు. వారు తెల్పునట్టి ప్రతి విషయం మనకు ప్రయోజనం చేకూర్చునవే. అన్నింటికన్న ప్రభావితమైన అంశమేమనగా వారు సమస్యలన్నింటిని ప్రస్తావించి ధర్మమును ఆధారము చేసుకొని వాటికి పరిష్కారం తెల్పినారు. ఆ సమస్యలన్నింటికి పరిష్కారం దేవున్ని గుర్తించుటలోనే ఉన్నదని తెలుపడం జరిగింది. ధర్మమము ఒక సమస్య కాకుండా పరిష్కార మార్గమని వారు తెలుపడం జరిగింది.

మరొక జర్మని మహిళ తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసినారు. “ ఈ ప్రసంగంలో కేవలం నేటి సమస్యలను గూర్చి మాత్రమే ప్రస్తావించడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. గతంలో అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై మాట్లాడడం జరిగింది. కాని వారి మాటలలో ఎలాంటి ప్రభావం లేకుండెను. వారు మాట్లాడిన విషయాలు సాధారణమైన అంశాలు. కాని ఖలీఫా గారి ప్రసంగం వారి ప్రసంగాలకు పూర్తి భిన్నముగా వాస్తవాలను కల్గి యున్నది. ఖలీఫా గారు నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వాస్తవ విషయాలను గూర్చి తెలుపడం జరిగింది. స్వార్థ పూరిత యుద్ధాలను గూర్చి తెలుపడం జరిగింది. సమాజంలో కొనసాగుచున్న మార్పులను గూర్చి తెల్పినారు. పౌరుసత్వంను గూర్చి తెల్పినారు. ఈ విషయాలన్ని సాధరణమైనవి, కావున వీటికి తగిన పరిష్కారమును కూడ ఖలీఫా గారు చూపినారు. ధర్మముపై నిబంధనలు విధించుటకు బదులు ధర్మమును వ్యాపింపజేయాలని చూసించారు. ప్రజలు దేవున్ని ఆరాధించాలని శ్రద్ధను కల్పించిరి. నేడు కొనసాగుచున్న యుద్ధాలకు ధర్మమునకు ఎలాంటి సంబంధం లేదని ఖలీఫా గారు ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. రాజకీయ అంశాలను కూడ వారు చర్చించారు. అగ్ర రాజ్యాలు బలహీన రాజ్యాల నుండి ప్రయోజనం పొందుతున్నాయని తెల్పినారు. కొన్ని సందర్భాలలో ఈ ప్రయోజనాలను బాహ్యముగా మరి కొన్ని సందర్భాలలో రహస్యముగా ప్రయోజనాలను పొందుతాయి. అగ్ర రాజ్యాలకు అనుకూలముగా ఉండమని ఆయా దేశాలపై ఒత్తిడి తీసుక రావడం జరుగుతుంది. ఇక్కడ నేర్చుకునే వారు అధికముగా ఉన్నందున ఖలీఫా గారు ఎంతో వివరణాత్మకముగా ప్రసంగించడం జరిగింది. దీని అర్థమేమనగా ప్రజలు శ్రద్ధగా వింటారు. దానిపై శ్రద్ధతో ఆలోచిస్తారు.

మరల జర్మనికి చెందిన క్రైస్తవ ఫాద్రి అంఢ్రియాస్‌వైస్ బ్రోట్ గారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. జల్సా సాలాన నుండి, అనేక మంది మిత్రుల చిరునవ్వు ముఖాల నుండి, సుగుణాల పరిమళంతో నిండిన ఈ వాతవరణం నుండి ఈ అద్భుత సమ్మేళనం, ఆప్యాయతల నుండి నేను ఎంతోగానో ప్రభావితుడినయ్యాను అని తెల్పిరి. ఆ తదుపరి నా ప్రసంగంను గూర్చి తెల్పుచూ ఖలీఫా గారి ప్రసంగం నన్ను ఎంతో ఆశ్చర్యమునకు గురి చేసింది. అణు యుద్ధంను గూర్చి నాకు ఇంతగా అవగాహన లేకుండెను. మనం సామాజికముగా, ఆర్థికముగా శాంతియుతముగా అభివృద్ధి చెందినప్పుడే మన ప్రగతి సాధ్యమవుతుందనే విషయాన్ని నేను కూడ ఏకీభవిస్తున్నాను. ఇందుకు అందరు కలసి కృషి చేయాలి. ఈ లక్ష్యము కొరకు మనకు ఒక పటిష్ట సమాజపు ఆవశ్యకత ఎంతైన అవసరం. తద్వారా మనం మత సామరస్యమును, వివిధ ధర్మాల సిద్ధాంతాలను కూడ కాపాడుకున్న వారమవుతాము. ఇందుకై అంతర్జాతీయ ధార్మిక సంస్థలు ప్రముఖ పాత్రను పోషించాలి.

అనేకులు తెల్పిన వారి అభిప్రాయాల నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించాను. ఇప్పుడు జల్సాను గూర్చిన మరి కొన్ని అభిప్రాయాలను కూడ మీ ముందు ప్రస్తావించెదను.

మెసిడోనియా నుండి ఒక బృందం వచ్చినది. అందులో 70 మంది సభ్యులు గలరు, వారిలో 8 మంది పాత్రికేయులు గలరు. రెండు ప్రాంతీయ టీ.వి చానల్స్ మరియు ఆరు జాతీయ టీ.వి చానల్స్‌కు చెందిన లేదా టీ.వి ఏజన్సీస్‌కు చెందినవారు గలరు. వారు జల్సా కార్యక్రమాలనే కాకుండా అనేక మందిని ఇంటర్వ్యూ కూడ తీసుకున్నారు. నన్ను కూడ కొన్ని ప్రశ్నలడుగగా నేను వారికి సమాధానమునిచ్చాను. పత్రకారులు కాకుండా ఆ బృందంలో 15 మంది క్రైస్తవ మిత్రులు కూడ గలరు. 23 మంది ముస్లిములు కాగా, 24 మంది అహ్మదీయ్య ముస్లిములు గలరు. అహ్మదీయేతర ముస్లిములలో నుండి 5 గురు సభ్యులు జల్సా కార్యక్రమాలను, ఇతర ఆధ్యాత్మిక కార్యకలాపాలను చూసి బైఅత్ చేసినారు. వీరికి కొన్ని రోజుల నుండి జమాఅత్‌ను గూర్చి ప్రచారం చేయడం జరుగుతుంది.

మెసిడోనియా బృంద సభ్యులొకరు శ్రీమతి అలెక్జాంద్రా దొనివా గారు మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నారు. వారి అభిప్రాయ విధానం ఒక ప్రత్యేకమైనది. తాత్వికముగా, కవిత్వముగా గలదు. అందుకే వారి అభిప్రాయమును మీ ముందు ప్రస్తావించుటకు సేకరించాను. వారిట్లనిరి. కుటుంబసభ్యులు లేకుండా అందమైన ఇంటిని ఎలా భావించుకోగలము?. సుగుణాలు లేకుండా మానవత్వంను గురించి ఊహించగలమా?. మానవుని వాస్తవికత ధర్మము, సిద్ధాంతాలు లేకుండా ఉండగలదా?. ప్రేమానురాగాలు లేకుండా మానవుడిని ఎలా ఊహించుకోగలము?. మానవుని ఆత్మశుద్ధత శాంతియుగా జీవిస్తూ, శాంతిని వ్యాపింప జేస్తున్నప్పుడే సాధ్యమవుతుంది. తద్వారా ఆత్మశుద్ధి, మత సామరస్యము పరస్పర గౌరవ మర్యాదలలో ఇమిడి యున్నది. దేవున్ని విశ్వసించడం, భూమండలంపై భవిష్యత్తుని స్థిరపర్చుకోవడం మానవునికి చాలా ముఖ్యం. ఈ విధానము ద్వారనే మనం మానవ జాతిని కాపాడుకోగలము. అహ్మదియ్య జమాఅత్ ఈ అంశాలన్నింటిని ఆచరిస్తుంది. అహ్మదీయులు శాంతిని వ్యాపింప జేస్తారు,

శాంతియుత బోధనలు చేస్తారు. సుగుణాలను అలవర్చుటకు ప్రయత్నిస్తున్నారు. మానవ జాతితో కూడ ఈ అంశాలను ఆచరింప జేయాలని ప్రయత్నిస్తున్నారు. అహ్మదీయులు ప్రజలను ఏకం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. వారిలో భక్తి పారవశ్యంను నింపుచున్నది. ప్రజలు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని, వారిలో ఐక్యత ఏర్పడాలని, వారు దేవుని సన్నిధికి చేరాలని అహ్మదియ్య జమాఅత్ ఆశించుచున్నది. ఈ సంవత్సరం నేను జల్స సాలానాలో ఎంతో మంచి వ్యక్తులను చూచినాను. చిరునవ్వుతో వారు మాకు సేవలందించుచుండిరి. వారు మమ్ములను గౌరవవించు చుండిరి. మంచి సుగుణాలతో ఆదర్శవంతమైన జీవితంను జీవించ వచ్చుననేది వారి నమ్మకం.

మరల వారిట్లనిరి. దేవునిపై నమ్మకమున్న, గట్టి విశ్వాసమున్న వారిని నేను తిలకించినానని కృతజ్ఞతాభావంతో తెలుపు చున్నాను. ఈ పుణ్య కార్యక్రమాలను మీరు కొనసాగింతురని నేను ఆశించుచున్నాను. ఇందుకై అధిక ప్రేమానురాగాలతో ఎక్కువ శ్రద్ధ చూపుదురని భావిస్తున్నాను. ఫలితముగా కొన్ని రోజులకు జీవిత ముఖ్యోద్దేశం, విలువ ఏమిటి? అనే విషయం అందరికి అర్థమవుతుంది.

ఇవి ముస్లిమేతరుల అభిప్రాయాలు. మనం మన జీవిత లక్ష్యమును గుర్తించుటకు అనుగుణముగా, గుర్తించిన వారిగా మారుటకు ఈ అభిప్రాయములు కారణం కావలెను.

మెసిడోనియా బృంద సభ్యులలోనే ఒక టీ.వి జర్నలిస్ట్ గలదు. వారి పేరు జురాంచో జురుస్కికి. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. నేను రెండొవ సారి ఈ జల్సాలో పాల్గొనుచున్నాను. ఈ సందర్భము నిజముగా గర్వించ దగింది. జల్సా ఏర్పాట్లు చాలా బాగున్నాయి. గత సంవత్సరము కన్న ఈ సంవత్సరము జల్సా ఏర్పాట్లు బాగున్నాయని నేను భావిస్తున్నాను అని తెల్పిరి. మరల ఇట్లనిరి. మీ ప్రసంగంతో నేను చాలా అనుభూతిని పొందాను. ప్రతి పదం మానవ మనుగడ కోసం ఒక పాఠం. “ అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు” అను నినాదం అంతర్జాతీయ స్థాయి నినాదం. దేవున్ని విశ్వసించడం, మానవ జాతికి మేలు చేయడం వంటి పనులు వివిద జాతుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను అంతమొందిస్తాయి. మరల వారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ప్రజలకు మంచిని నేర్పిస్తుంది అని కూడ కొనియాడారు. ఆ తరువాత నా ప్రెస్ కాన్ఫెరెన్స్‌ను గూర్చి ప్రస్తావిస్తూ ఇట్లనిరి. పాత్రికేయులకు ఖలీఫా గారిచ్చిన సమాధానాలు మానవత్వానికి ఆదర్శముగా నిలుస్తాయి. మరల ఇట్లనిరి. నేను కూడ ఒక పాత్రికేయుడిని. ఏదో ఒక రోజున నేను వారిని పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూ తీసుకోవాలని చూస్తున్నాను అని కూడ తమ కోరికను వెల్లడించిరి. మరల వారిట్లనిరి. మంచి మంచి ఉపదేశాలనిస్తున్నారు. వీటి వలన అధికులు అహ్మదియ్యత్‌లో చేరుతారని నేను ఆశిస్తున్నాను. వారందరు మానవ జాతి మనుగడకు ప్రయత్నిస్తుంటారు అని కూడ వెల్లడించిరి. ఇన్షా అల్లాహ్ అహ్మదియ్య జమాఅత్ ద్వారనే ఇస్లాం వ్యాపిస్తుందని ప్రపంచీకులు గుర్తిస్తున్నారు.

మరల వోజో మానెవ్‌స్కి గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. నేను చాలా లోతుగా అహ్మదీయుల సందేశమును అధ్యాయణం చేశాను. ఒక పాత్రికేయుడిగా అనేక ధర్మాలలో ఇంచు మించు బోధనలను నేను చవి చూశాను. ఇస్లాం ధర్మపు పునాది అల్లాహ్‌పై గల ప్రేమ మరియు మానవ జాతి పట్ల గల అభిమానంపై ఆధారపడి యున్నదని గ్రహించాను. నేటి కాలంలో ఈ సందేశంనకు ఎంతో అవశ్యకత గలదు. ప్రపంచాన్ని కుదిపేస్తున్న అనేక సమస్యలకు ఈ ప్రేమపూర్వక సందేశమే ఒక పరిష్కారం. నేడు ఐరోపా దేశస్తుల అనేక సమస్యలకు కారణం స్వార్థ రాజకీయ నాయకులు శక్తివంతులుగా ఎదగడం. ఇందుకు పరిష్కార మార్గము వివిధ ధార్మిక వేత్తలు, సామాజిక, మానవత్వ సంఘాలకు చెందిన వ్యక్తులు కూర్చొని పరస్పరం చర్చించుకోవడం. ఒకవేళ మనం దేవుని అన్వేషణ ప్రారంభంచినచో వివిధ మతాలలో ఏ మాత్రం అధిక తారతమ్యాలు లేవని మనకు స్పష్టముగా అర్థమవుతుంది. మరల వారిట్లనిరి. మనం దేవుని నుండి ఎంత దూరముగా పరుగెడుతామో అంతే దూరముగా మనం మానవత్వం నుండి, ప్రజల నుండి పరుగెత్తిన వారమగుదుము. ప్రాపంచిక ఐశ్వర్యవంతమైన జీవితము ఆధ్యాత్మిక జీవితాన్ని, మానవ సంబంధాలను ముక్కలు ముక్కలు చేయుచున్నది. అందుకే మనం మన కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కాపాడుకుంటూ మన అనుబంధాలను పెంపొందించుటకు ప్రయత్నించ వలెను.

మరల జాని రెజిప్యూ గారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. “ నేను నా కుటుంబ సభ్యులతో జల్సాలో పాల్గొన్నాను. జల్సా చాలా బాగా జరిగింది. జల్సా మాకు ఒక గొప్ప అనుభవంను ఇచ్చినది. మెసిడోనియాలో నేను మొదటి సారిగా అహ్మదియ్య సందేశమును విన్నప్పుడు ఈ సందేశం ప్రజలకు ప్రయోజనకరముగా ఉంటుందని భావించాను. ముందుగా మా కుటుంబ సభ్యులు ఈ సందేశమును స్వీకరించారు. ఆ తరువాత నాకు కూడ మార్గదర్శనం చేశారు. జల్సాలో పాల్గొనుటకు నాకు అవకాశం కల్పించి నందుకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మరల తానియా గారిట్లు తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. ఇక్కడ నాకు అంత క్రొత్త క్రొత్తగా ఉన్నప్పటికి చాలా బాగుగా అనిపించింది. ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. ప్రత్యేకించి సేవలందించు వారు ఎంతో సద్భావనతో వ్యవహరించారు. చిరునవ్వులు చిందిస్తూ మాకు సేవలందించారు. ఎంతో ఉత్సాహ వంతముగా సేవలు చేయుచుండిరి.

మరల బల్గారియా విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ఒక విద్యార్థి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. అహ్మదీయులు ఎంతో సానుభూతి పరులు, అందువలనే ఈ రోజు నేను ఈ జల్సాలో పాల్గొన్నాను. బైఅత్ కార్యక్రమమును నేనొక అద్భుత ఘట్టముగా భావించుచున్నాను. నా మనోభావాలను వ్యక్తపర్చుటకు నాకు పదాలు దొరకడం లేదు. ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు ఏకం కావడం నిజంగా ఇదొక మహత్యం.

బల్గారియా నుండి 49 మందితో కూడిన ఒక బృందం వచ్చినది. వారిలో 15 మంది అహ్మదీయులు కాగా, 34 మంది అహ్మదీయేతరులు, క్రైస్తవులు గలరు. బృందములోని ఒక క్రైస్తవ మహిళ జూలియా గారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ జల్సాలో వేలాది సభ్యులతో పాటు నేను పాల్గొన్నందుకు ఉత్సుకతకు లోనవుతున్నాను. నేను క్రైస్తవ మతస్తురాలి నైనను మీ ప్రసంగము నాకు చాలా నచ్చినది. మీరు చేసిన ప్రార్థనలు మనసుకు హత్తుకుపోయెను. పవిత్ర ఖుర్ఆన్ పఠనము, దాని అనువాదము కూడ నాకు చాలా నచ్చినది. విద్యార్థులకు బహుమతులు కూడ మీరు మీ స్వహస్తాలతో బహుకరించట ప్రశంసించదగ్గ విషయము. మీ దుఆలు మా కోసం స్వీకరించబడాలని మరల వారు నా దుఆలను గూర్చి కోరుకొనిరి.

బల్గారియా బృందములో వచ్చిన మరొక మహిళ క్రాస్‌మీరా గారిట్లనిరి. మూడవ సారి జల్స సాలానా జర్మనిలో పాల్గొను అవకాశము నాకు లభించినది. ప్రతి సంవత్సరం క్రొత్త క్రొత్త విషయాలను నేర్చుకొంటున్నాను. ఉపన్యాసాలను నేను చాలా శ్రద్ధగా వింటాను. ఎందుకనగా నేనొక ఫిజియోథెరపిస్టును, సైకాలజిస్టును కూడ. ఈ ఉపన్యాసాలలో తెలుపబడే అహ్మదియ్య జమాఅత్ బోధనల ద్వారా నేను నా ప్రతి రోగి సమస్యలను ఉత్తమ రీతిలో పరిష్కరించగలను. నేను నా కొరకు


| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | “మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **“ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు”** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

కూడ మంచి ఉపదేశములను సమకూర్చుకొని వెళ్ళుచున్నాను.

బల్గారియా బృందానికి చెందిన మరొక క్రైస్తవ మహిళ ఇవాంకా గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసినారు. జర్మని జల్సాలో మొదటిసారిగా పాల్గొను అదృష్టం నాకు లభించినది. ఈ ఏర్పాట్లన్ని చూసి నేను చాలా ఆశ్చర్యమునకు గురైనాను. ప్రత్యేకించి గ్లాసులలో మాకు మంచినీరు అందించు బాలికలను చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను.

గాలియా అను మరొక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు. నేను మూడు రోజులు జర్మని జల్సాలో పాల్గొన్నాను. జల్సా అతిథులకు ఇచ్చిన ఆతిథ్యంను, ఏర్పాట్లను చూసి మంత్ర ముగ్ధురాలినయ్యాను. జల్సా సమయంలో నేను కలిసిన సద్గుణాలు, సద్భావనలు కల్గినటు వంటి జమాఅత్ సభ్యులను చూసి కూడ చాలా ప్రభావితురాలి నయ్యాను.

ఈ సంవత్సరము హంగ్రి నుండి అతిథుల బృందం ఒకటి వచ్చినది. ఆ బృందములో 8 మంది అతిథులతో పాటు 11 మంది అహ్మదీయులు పాల్గొన్నారు. రోమా జాతికి చెందిన నజావ విన్స్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " మేము మా జాతి ప్రగతికి, అభ్యున్నతికి న్యాయపరమైన సహకరమును అందించుటకు ఒక సంస్థను ఏర్పాటు చేసుకున్నాము. మా సంస్థకు 16వేల మంది సభ్యులున్నారు. నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. మరల వారిట్లనిరి. మేము మా సంస్థ కార్యకలాపాల కోసం వివిధ సంఘాల నేతలను కలుస్తుంటాము. వివిధ సంఘాల సమావేశాలకు, కార్యక్రమాలకు వెళ్ళుతుంటాము. ఈ క్రమంలోనే యూదుల సమావేశాలలో, ముసల్మానుల సమావేశాలలో, క్రైస్తవుల సమావేశాలలో పాల్గొన్నాము. కాని అభిమానం, ఆప్యాయతలు, గౌరవ మర్యాదలు, సమానత్వం, సోదరభావంను నేను ఇక్కడ చూసినంతగా మరే సమావేశాలలో చూడలేదు. ఇలాంటి అద్భుత దృశ్యాలను నేను నా జీవితంలో ఎన్నడు, మరే సమావేశాలలో చూడలేదు. తరువాత వారు ఈ జల్సాలో పాల్గొను అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మరల ఇట్లనిరి. " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" అను నినాదమునకు పూర్తి ఆచరణాత్మకత ఇక్కడే చూస్తున్నాను. మరల వారిట్లనిరి. ఈ అనుభూతిని నేను నా జీవితాంతము మరిచిపోలేను అని తెల్పిరి. పైగా వారు ఈ జల్సాలో పాల్గొనడం వలన చాలా ఉద్వేగంనకు గురైనారు. మరల వారిట్లనిరి. మా దేశంలో ముసల్మానులు వలసలు వచ్చినందున వారి పట్ల మా దేశస్థులకు చాలా ద్వేషం ఉండేది. గతంలో కూడ మేము ముసల్మానులకు చేయుతను కల్పించుటకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాము. కాని ఇకపై ముసల్మానులకు వ్యతిరేకముగా మీడియా చేయుచున్న ప్రచారం తప్పుడు ప్రచారమని గతంలో కన్న ఎక్కువగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల వరకు ఈ సందేశమును అందించెము.

యమన్ నుండి వచ్చినటు వంటి వఫాహుస్సైన్ షర్మాని గారు తన కుమారుడు, తల్లితో ప్రస్థానం చేసి హంగ్రికి చేరుకున్నారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి. గత సంవత్సరపు జల్సాలో మరియు ఈ సంవత్సరపు జల్సా పాల్గొను అదృష్టం నాకు లభించింది. గత సంవత్సరము వీరు మహిళ జల్సా ప్రాంగణంలో కూర్చున్నప్పుడు తనకు తాను చాలా సౌకర్యవంతముగా కూర్చున్నానని కూడ తెలియజేశారు. కావున ఈ సంవత్సరము కూడ వీరు మహిళ జల్సా ప్రాంగణంలోనే కూర్చొని జల్సా కార్యక్రమాలన్నింటిని ఆసక్తితో విన్నారు. ఈ వాతవరణం వారి కొరకు ఒక ఆధ్యాత్మికతతో కూడిన వాతవరణంను నెలకొల్పింది అని తమ భావోద్వేగములను తెలియజేశారు.

మరొక అతిథులు బెసిమ్ జోజి గారు జల్సా చివరి రోజున బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. వీరు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు. ఈ అద్భుత అవకాశం లభించినందుకు నేను అల్లాహ్ తాలాకు చాలా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

సినాన్ బ్రెషనాజ్అను మరొక అతిథులు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు. గతంలో నాతో (ఖలీఫాతో) జరిగిన పరిచయం వలనే నేను అహ్మదియ్యత్‌న స్వీకరించాను. అప్పటి నుండి వీరిపై జమాఅత్ ప్రభావం చాలా అధికముగా ఉండేది. ప్రతి సంవత్సరము వీరు జర్మని జల్సాలో పాల్గొనుటకు వచ్చేవారు. అలా చివరికి బైఅత్ చేయు భాగ్యం కూడ వారికి లభించింది.

మరొక అహ్మదీయ మిత్రులు బిక్కం బిచ్చి గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెలియజేశారు. వారిట్లు తెల్పిరి. నేను 2004లో బైఅత్ చేశాను. వీరు జర్నలిజంలో డిగ్రిని పూర్తి చేసి ఉన్నత చదువులు కూడ చదువుచున్నారు. ఈ కారణంగానే వీరు 2014వ సంవత్సరం నాటి జల్సాలో మెడల్‌ను కూడ పొందడం జరిగింది. ఆ తరువాత నేను అల్బేనియాలోని ఆన్‌లైన్ పత్రికలలో పాత్రికేడియుగా పని ప్రారంభించాను. గత సంవత్సరము నేను జల్సాలో పాల్గొనుటకు సెలవులు పెట్టుకొనగా తిరస్కరించడం జరిగింది. అందుకని నేను ఆ పనిని వదిలి వేశాను. ఎందుకనగా నేను ఈ జల్సాలో పాల్గొనలేక ఉండలేక పోవుచున్నాను. మరల వారిట్లనిరి. అదే రోజు అల్లాహ్ తాలా నాకు మరొక మీడియా కంపెనీలో ఉద్యోగమును కల్పించాడు. అప్పుడు నేను జర్మని జల్సాలో పాల్గొన్నాకే ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తానని తెలియపర్చగా వారు అందుకు అంగీకరించారు. ఈ సంవత్సరము కూడ నేను గత నాలుగు నెలల నుండి మరొక ఆన్‌లైన్ పత్రికలో మరల పాత్రీకేయునిగా పని చేయడం ప్రారంభించాను. కంపేని నిబంధనల ప్రకారం ఆరు నెలల కంటే ముందుగా సెలవులు ఇవ్వడం కుదురదు. కాని నేను జల్సా కోసం సెలవులు పెట్టుకున్నాను. దానిని వారు తిరస్కరించారు. నేను ఆ ఉద్యోగానికి కూడ రాజినామ చేశాను. అంతలోనే మరల నాకు మూడు కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు లభించాయి. వాటిలో ఒకదానిని నేను ఎంచుకున్నాను. వారికి కూడ నేను జర్మని జల్సా తరువాత నుండియే ఉద్యోగంలో చేరుతానని తెలియపర్చాను. అందుకు వారు అనుమతినిచ్చారు అని తెలియజేశారు. ఇది వారిలో ఉన్నటువంటి విశ్వాసం. ధార్మికతకు ప్రపంచంపై ప్రాధాన్యత కల్పించడమంటే ఇది. దీనిని నూతన అహ్మదీయులు ఆచరణాత్మకముగా చూపిస్తున్నారు.

మరో అహ్మది మిత్రులు గజమ్ మజాచి గారు గతములో 'అధర్మ సంస్థ'కు చెందియుండిరి. వారికి జమాఅత్‌తో పరిచయం ఏర్పడినందున ధర్మము గురించి ప్రత్యేకంగా ఇస్లాం అహ్మదియ్య జమాఅత్ వివరించే నిదర్శనములు వారికి చాలా నచ్చినవి. అంతకు ముందు మౌల్వీల కథల వలన వారు ధర్మము పట్ల విసుగు చెంది యుండిరి. వారు కొన్ని సంవత్సరాల క్రితం బైఅత్ చేసిరి. క్రమ క్రమంగా ఇస్లామీ పద్ధతులకు అలవాటు పడిరి. వారిట్లనిరి. జల్స సాలానా నాకు చాలా నచ్చినది. ఏర్పాట్లు, అతిథి మర్యాదలు ప్రతి సంవత్సరం మాదిరిగానే చాలా గొప్పగా యుండెను. లజ్నలో నేను చూసిన ఉపన్యాసము, ముగింపు ఉపన్యాసము గురించి వారిట్లనిరి. ఇవి నన్ను చాలా ప్రభావితం చేసినవి. ఈ సందేశమును పురుషులైన మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను.





జర్మనిలో నివాసముంటున్న మరో అతిథులు ఈలి శివాన్ని అల్‌బానియన్ ఇట్లనిరి. జల్సా సాలానా ప్రతి అహ్మది ముస్లిం కొరకు ఒక గొప్ప ఆధ్యాత్మిక సమావేశము. ఈ జల్సాలో కేవలం అహ్మదీయులే కాకుండా ఇతర మతాలకు చెందిన వారు కూడ పాల్గొంటారు. జల్సా సాలానాలో పాల్గొన్నందున ఒక వైపు ఇస్లాం ప్రాథమిక బోధనలను గురించి అవగాహన ఏర్పడుతుండగా మరో వైపు అహ్మదియ్యా జమాఅత్‌లో వున్నటువంటి ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ఆయా బోధనలను ఆచరణాత్మక ఉదాహరణలను చూచే అనుభవము కలుగుతుంది. ఈ మూడు రోజులు స్త్రీ పురుషుల సభా ప్రాంగణములలో కేవలం సమావేశాలే నిర్వహించబడ్డాయి. అందులో నేటి కాలంలో ఎదురవుతున్న సమస్యలకు, సవాళ్ళకు తగిన విధముగా ఇస్లాం బోధనల ద్వారా పరిష్కార మార్గమును చూపడం జరిగింది. ఒక అహ్మది ముస్లింగా నేను సంవత్సరం పొడుగునా ఈ ఆధ్మాత్మిక సమావేశము కొరకు నిరీక్షించుచుంటాను. ఎందుకనగా ఇక్కడ నిజమైన సోదరభావము లభిస్తుంది, దానిని గూర్చి వివరించుట అసాధ్యము. స్వచ్ఛమైన ప్రేమానురాగాలు జమాఅత్ సభ్యులందరి నుండి చూపించడం జరుగుతుంది. ఈ సభలో పాల్గొనందున నేను స్వర్గములో వున్నట్లు, ప్రపంచములో అందరికంటే అదృష్టవంతుడనని భావిస్తాను. రాబోవు సంవత్సరం సభ కొరకు నేను చాలా ఆత్రుతతో ఎదురుచూస్తుంటాను.

మరల జార్జియా నుండి 85 సభ్యులతో కూడిన ఒక బృందము జల్సాలో పాల్గొన్నది. రష్యా నుండి వచ్చిన బృందాలలో ఈ బృందమే పెద్ద బృందము. ఒక సామాజిక సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నటు వంటి బీసూ గారు ఇట్లనిరి. అనేక మంది అహ్మదీయులను కలుసుకునే అవకాశము లభించింది. ఈ జమాఅత్ ఏ స్థాయి వరకు మత సామరస్యతకు కట్టుబడి యున్నదని నేను అహ్మదీయులతో మాట్లాడు చున్నప్పుడు అంచనా వేశాను. ఈ అంశంపై నేను ఇద్దరు అహ్మదీయులతో ముచ్చటించాను, ముచ్చటిస్తూ ముచ్చటిస్తూ ఒక్కసారిగా నేను ముసల్మానుడిని కాను క్రైస్తవుడిని అని వారికి తెలియజేశాను. తద్వారా వారిలో ఎలాంటి మార్పు వస్తుందో చూడాలని భావించాను. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా నేను తెలుపుటకు ముందు అహ్మదీయులు ఏ విధముగా నాతో గౌరవ మర్యాదలతో ముచ్చటించ సాగిరో అదే విధముగా నేను తెలిపిన తరువాత కూడ వారు నాతో ముచ్చటించ సాగిరి. ఎలాంటి తారతమ్యాలను చూపలేదు అని తెల్పిరి. ఈ విధముగా కూడ ఇతర మతస్థులు మనలను పరీక్షించుటకు ప్రయత్నిస్తారు.

జార్జియా బృందంలోనే ధార్మిక విద్యగల విద్యార్థిని నానూకా గారు కూడ యుండిరి. వారు బైఅత్ వేడుకగురించి ఇట్లనిరి. బైఅత్ వేడుక గురించి నేను నా మనోభావాలను వెల్లడించుచున్నాను. ధార్మిక ఐక్యత దృశ్యము నాకిక్కడ కనిపించినది. విభిన్న కులాలకు, జాతులకు చెందిన వ్యక్తులు ఎలా శాంతియుతంగా వుండగలరో నాకు అర్థమైనది. నేను ధార్మిక విద్య అభ్యసించుచున్నాను. జల్సకు మొదటి సారి వచ్చినాను. ఈ జల్సాలో మొదటి సారిగా పాల్గొనుచున్నాను. ఈ జల్సా శాంతి స్థాపనకు ఒక గొప్ప మార్గమని నేను విశ్వసించుచున్నాను.

నానా కుద్రియాని అను మరొక మహిళ తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. నేను ముస్లిం మహిళను కాను, క్రైస్తవ మహిళను అంతకన్న కాదు. కాని నేను ఈ జల్సాలో పాల్గొన్న తరువాత నేను ఇస్లాం ధర్మము వైపు మొగ్గుచూపుతున్నానని గ్రహించాను. నా ధర్మమును గూర్చి ఒక ఖచ్చితమైన నిర్ణాయానికి రావలెయునని కూడ తప్పని పరిస్థితులలో నిశ్చయించుకున్నాను.

మరల జార్జియా బృందానికి చెందిన మరొక విద్యార్థి జోర్జియో గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. వీరొక మస్జిద్ ఇమాం గారి సోదరుని కుమారుడు. వారిట్లనిరి. నేను పేరుకు మాత్రమే ముసల్మానుడిని. కాని నేను ఈ జల్సాలో పాల్గొన్నందున అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫా గారి ఆధరాభిమానాలను చూసిన తరువాత ఈ జమాఅత్‌ను గూర్చి మరింత క్షుణ్ణముగా అధ్యాయనం చేయాలని నిశ్చయించుకున్నాను.

కొసోవో నుండి కూడ 45 మంది సభ్యులతో కూడిన ఒక బృందం వచ్చినది. వారిలో అహ్మదీయులు 30 మంది కాగా 15 మంది అహ్మదీయేతరులు. బృందములోని ఒక మిత్రులు శ్రీ షీబ్ జకర్జీ గారిట్లనిరి. వీరు రెండవ సారి మన జల్సాలో పాల్గొనడం. జల్సాలో పాల్గొనాలని సమాచారము అందుకోగానే వీరు చాలా ఆనందానికి లోనైయ్యారు. కాని ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించుకొని చాలా సందిగ్దానికి లోనైరి. వారిట్లనిరి. కాని జల్సలో పాల్గొనుట, వర్తమాన ఖలీఫాతో భేటి అగుటకు నేను ఆత్రుతపడుచుంటిని. కావున నేను నా ఆవును విక్రయించి జల్సాలో పాల్గొను ఖర్చులకు డబ్బు సమకూర్చుకొంటిని అని తెల్పిరి. అహ్మదీయులైన తర్వాత ఈ విధంగా కూడ త్యాగములు చేసి జల్సాలో పాల్గొనుటకు ప్రజలు ప్రయత్నింతురు. వీరు గత స్మృతులను తిరుగవ్రాస్తున్నారు.

కొసూవే బృందానికి చెందిన అతిథులలోనే మిష్టర్ సికిందర్ అస్లాని గారు కూడ ఉన్నారు. వీరు అల్బానీయన్ భాష మరియు రచయితలకు ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు. వీరికి ఈ సంవత్సరము బైఅత్ చేయు భాగ్యము కూడ లభించినది. వారిట్లనిరి. నేను కావాలని వేతికినా కూడ నాకు ఈ జల్సాలో ఎక్కడ ఎలాంటి లోపము కనిపించలేదు. ఉపన్యాసాలు కూడ ఎంతో ఆసక్తిగా యున్నవి. మరల వారు నా ఉపన్యాసానికి ప్రభావితులైనారని కూడ తెల్పినారు. బైఅత్ చేయడం కూడ ఒక వరమే. దీనిని మనం చాలా గౌరవించవలెను. ఎందుకనగా ఈ సమాజంలో మనం ఒకే హస్తముపై ఏకం కావడమే మన విజయానికి తాళం చెవి వంటింది.

మాల్టా నుండి వచ్చిన ముగ్గురు మహిళ అతిథులు స్త్రీల సభా ప్రాంగణమును సందర్శించిరి. వారిట్లనిరి. మాకు చాలా మంచి మర్యాదలు చేసినారు. మాకు ఏమైన కావాలా? అని పదే పదే మమ్ములను అడుగేవారు. స్త్రీల సభా ప్రాంగణములో ఒక కుటంబ వాతావరణము నెలకొనియుండెను. మేము పరస్పరం శతబ్దాలను నుండి తెలుసు అన్నట్లు మేము అక్కడి యుంటిమి. కాని మేము మొదటిసారి భేటి అగుచుంటిమి.

వీరు మరల ఇట్లనిరి. స్త్రీల సభా ప్రాంగణము చాలా సౌలభ్యముగా ఉండెను. రెండు ప్రాంగణముల వాతావరణమును గమనించే అవకాశము మాకు లభించెను. ఇస్లామీ బోధనల అనుసారము స్త్రీ, పురుషులకు వేర్వేరు ఏర్పాట్లు చేయుటలో గల గొప్ప వివేకము, తత్వమును సరియైన రీతిలో అర్థము చేసుకొను అవకాశము మాకు లభించినది. స్త్రీలు విడిగా వున్నందున చాలా మంచి సౌకర్యవంతముగా, మనశ్శాంతిగా భావించుచున్నారు. తమ ఏర్పాట్లను చూసుకొను, తమ ప్రతిభా సామర్థ్యమును చూపించుకొనుటకు చాలా చక్కటి అవకాశము వారికి లభించుచున్నది.

స్త్రీ, పురుషులకు విడి విడిగా ఏర్పాట్లు చేయడం చాలా అవసరమని ఇప్పుడు ఇతర మతస్థుల వారు కూడ అంగీకరించుచున్నారు. ఒకే చోట ఎందుకు ఏర్పాటు చేయకూడదని, స్వాతంత్ర్యమెందుకు కల్పించడం లేదని మనలోని కొందరు యువతి యువకులు ఆలోచిస్తుంటారు వారు ఈ వాస్తవమును గ్రహించవలెను.

మల్టా బృందంలోని మరొక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. వీరు కొన్ని రోజుల క్రితమే వివాహం చేసుకున్నారు. వారిట్లనిరి. మీరు మహిళను గూర్చి చేసిన ప్రసంగానికి నేను చాలా ప్రభావితురాలినైయ్యాను. మీరు స్త్రీ, పురుషుల బాధ్యతలు, హక్కులను గూర్చి చాలా స్పష్టముగా వివరించారు. కుటుంబాలలో కూడ కొన్ని సమస్యలు ఎదురవుతాయి. మీరు చూపిన పరిష్కార మార్గలు చాలా ప్రయోజనంను చేకూర్చుతాయి. మరల వారిట్లనిరి. వివాహం కన్న ముందు పవిత్రముగా ఉండాలని, తమ శీలంను కాపాడుకోవాలని బోధించు ఇస్లాం బోధనలు ఎంతో వివేకమును కల్గి యున్నవి. ఇది చాలా ముఖ్యమైన విషయం. శారీరక, మానసిక పరిశుద్ధతల వైపు, పవిత్రత, ధార్మికతల వైపు కూడ మీరు చాలా శ్రద్ధను కల్పించారు. మరల ఇట్లనిరి. ఒకవేళ నేను మరోసారి జల్సాలో పాల్గొన్నచో ఆ సమయ మంతయు మహిళ ప్రాంగణంలోనే గడుపుటకు ఇష్టపడుతాను. ఎందుకనగా అక్కడ లభించునట్టి వాతవరణం ఎంతో ఆధ్యాత్మికతను, పవిత్రతను కల్గి ఉంటుంది.

ఖర్ఘిస్తాన్ నుండి వచ్చిన ఒక అతిథి ఇట్లనిరి. జల్సలో పాల్గొన్నందుకు అసాధారణ భావనలు కలిగినవి. అహ్మది కాక ముందు నేనెన్నడు ఏడ్వలేదు. కాని ఖాదియాన్, జర్మనిలో మాత్రమే ఏడ్చినాను. మనసులో ఒక సున్నిత మార్పు ఏర్పడుచున్నట్లు తెలుస్తుండెను. బైఅత్ చేసిన ప్రతి ఒక్కరిని కలుసు

కున్నప్పుడు నా విశ్వాసము పెరుగసాగెను. నేను గతంలో మౌల్వీగా పని చేసితిని. కాని అహ్మదియ్య జమాఅత్ పుస్తకములను చదివిన తర్వాత దజ్జాల్, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన విషయములన్ని అర్థమైనవి. నాపై చల్లని నీరు పడుచున్నట్లు, ఇప్పుడు నేను స్వచ్ఛమైన, నిజమైన ముస్లిం అయినట్లు నేను బైఅత్ సందర్భమున భావించితిని.

మరల అబ్దుసత్తార్ అను మరొక అతిథి తజకిస్తాన్ నుండి వచ్చిరి. వారిట్లనిరి. అహ్మదీయులు ముస్లింలు కారు అని, మద్యాపానంను ఆమోదయోగ్యముగా భావించెదరనే విషయాన్ని నేను విన్నాను. జల్సాలో పాల్గొనుటకు ముందు నేను అహ్మదీయుల మస్జిద్ అయినా మస్జిద్ సుబ్‌హాన్‌ను సందర్శించాను. ఈ మస్జిద్ జర్మనిలో గలదు. మరల వారిట్లనిరి. అందులో నేను వారితో కలిసి నమాజ్ సల్పుగా అహ్మదీయులు కూడ ముసల్మానులే అనే విషయం తెలిసింది. ఇస్లాం ఐదు మూల స్థంబాలకు అనుగుణముగా వీరు నడుచుకుంటారని తెలిసింది. జల్సా పాల్గొన్న తరువాత అహ్మదీయులు ఇమాం మహ్దిని విశ్వసించుతారని, మద్యపానంను సేవించరని, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అనుసరించి నడుచుకుంటారని తెలిసింది. జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి అనేక విషయాలు తెల్సినవి. తద్వారా నేను ప్రాథమిక సిద్ధాంతాలను అనుసరించి మీరు ముసల్మానులే అని నిర్ధారణకు వచ్చాను. ఇస్లాం మూల స్థంబాలు, విశ్వాస మూలు స్థంబాలు కూడ ఇరువురివి ఒక్కటే అని తెలిసింది. హజ్ యాత్ర తరువాత ఇంత పెద్ద స్థాయిలో ముసల్మానులను ఏకం కావడంను నేను చూస్తున్నాను.

58 మంది సభ్యులతో కూడిన ఒక బృందం లిథూవేనియా నుండి వచ్చినది. వారిలో 12 మంది అహ్మదీయులు కాగా, 46 మంది అహ్మదీయేతరులు. వారిలో నుండి పిత్రస్ యానులివెన్స్ గారు తమ అభిప్రాయమును తెల్పుచు ఇట్లనిరి. జల్సాలో పాల్గొనుటకు ముందు ఇస్లాం ధర్మమును గూర్చి నాకు ఎలాంటి సదుద్దేశం ఉండేది కాదు. కాని ఈ జల్సాలో పాల్గొన్న తరువాత నా ఆలోచనలు పూర్తి స్థాయిలో మారిపోయాయి. ముసల్మానులు తమ సిద్ధాంతాలను తూచ తప్పకుండా పాటిస్తారని జల్సాలో పాల్గొన్నతరువాత నాకు తెలిసింది. ఒక విధముగా చెప్పదలచినచో వీరు కూడ క్రైస్తవుల వలె ఎంతో గాఢంగా ఆచరిస్తుంటారు.

మరల లెథూవేనియా నుండి వచ్చిన మరొక అతిథురాలు మానిఫా గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసినారు. జల్సాలో పాల్గొనుటకు ముందు వరకు నేను ఇస్లాం ధర్మమును గూర్చి అనుమానంను కల్గి యుంటిని. ఎందుకనగా కొందరు ముసల్మానులు ఎంతో ఉద్రేకముగా, ఇతర ధర్మాలను గూర్చి సహించని విధముగా ఉంటారు. కాని జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదీయ ముసల్మానులు ఇతర మతస్థులను గౌరవిస్తారని, మానవజాతి మొత్తానికి శాంతి సామరస్యతలను, ప్రేమాను రాగాలను పంచువారని తెలిసింది.

లెథూవేనియా నుండి ఒక లాయిర్ కంపెని వ్యవస్థపాకులు కూడ జల్సా పాల్గొనుటకు వచ్చారు. వారి పేరు షార్వేన్స్. వారిట్లనిరి. జల్సా సాలాన ఎంతో ప్రాముఖ్యతను కల్గియున్నది. ఎందుకనగా అందులో ఇస్లాం యొక్క సామరస్యమైన బోధనలను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. ఇస్లాంను గూర్చి ఏర్పడినట్టి తప్పుడు భావాలను ఈ జల్సాలో తుడిపి వేయడం జరుగుతుంది.

జనవరి 2019లో బైఅత్ చేసిన ఒక అహ్మదీ మిత్రుడు సిరియా నుండి జల్సాలో పాల్గొన్నాడు. వారు తాను బైఅత్ ఏ విధముగా చేసాను అనే ఘటనను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. వారి తండ్రిగారు 2008లో సిరియాలో బైఅత్ చేశారు. వారితో పాటు వీరి సోదరులలో ఒకరు కూడ 2008లోనే బైఅత్ చేశారు. కాని నేను బైఅత్ కంటే ముందే మూడుసార్లు జల్సాలో పాల్గొన్నాను. జమాఅత్ సభ్యులు ఉద్వేగనకు లోనై జల్సా తరువాత ఏడ్చేవారు. ఆ దృశ్యాలను చూసి నేను ఆశ్చర్యపోయేవాడిని, పైగా వారిని చూసి వీరు ఎందుకు ఏడ్చుచున్నారు అని నవ్వేవాడిని. అలా నేను కొన్ని సంవత్సరాల వరకు వ్యతిరేకిస్తూనే ఉన్నాను. బైఅత్ చేయలేక పోయాను. ఆ తరువాత అల్లాహ్ తాలాతో ఒకవేళ ఈ జమాఅత్ నిజమైనదే అయినచో నాకు నీవే స్వయముగా మార్గదర్శనం ఎచేయుము అని దుఆ చేశాను. అందుకు నేను ఒక స్వప్నంను చూశాను. అందులో జమాఅత్ సభ్యులందరు కూర్చొని ఉన్నారు. నేను మొదటి వరుసలో కూర్చొని ఉన్నాను. అందరు నిశబ్ధముగా కూర్చొని ఉన్నారు. ఇంతలోనే ఖలీఫా గారు రావడం జరుగుతుంది. అప్పుడు నేను ఏకధాటిగా ఏడ్వడం ప్రారంభించాను. నన్ను చూసి ఖలీఫాగారు తమ వద్దకు పిలుచుకున్నారు. నీవు ఎక్కడి నుండి వచ్చావు. నా దగ్గరకు వచ్చి కూర్చొమన్నారు. అంతలోనే నేను మేల్కొన్నాను. నా హృదయం బైఅత్ చేయుటకు సిద్ధముగా ఉండెను. అందువలన నేను బైఅత్ చేశాను. ఈ స్వప్నమును స్వయముగా వారే నాకు వినిపించారు. వినిపించే సమయంలో చాలా ఉద్వేగానికి గురైనారు. తరువాత కూడ వారిపై ఎప్పుడు నా చూపు పడిన కూడ వారు ఉద్వేగానికి లోనయ్యేవారు.

బెల్జియం నుండి లౌక్ బాలన్ అను ఒక నవయువకుడు జల్సాలో పాల్గొనుటకు వచ్చెను. వారిట్లనిరి. నేను కొన్ని నెలల క్రితమే బైఅత్ చేశాను. నేను జమాఅత్‌ను గూర్చి విన్న దానికి ఈ జల్సా ఒక ఆదర్శప్రాయముగా నిలిచింది. ఇంతటి ఆధ్యాత్మిక వాతవరణంలో పాల్గొన్నందుకు నేను అదృష్టవంతునిగా భావిస్తున్నాను.

సెనిగాల్ నుండి కూడ ఒక అతిథుడు జల్సాలో పాల్గొన్నాడు. వారు అక్కడి కమీష్నర్‌గా పని చేయుచున్నారు. వారు కూడ నాతో జరిగిన భేటిని గూర్చి ప్రస్తావించడం జరిగింది. వారిట్లనిరి. భేటి తరువాత నాకు చాలా ఆనందం కల్గింది. ఖలీఫా గారి ఉపన్యాసాలు ప్రేమాభిమానలు, ఏకేశ్వర ఆరాధనలతో కూడిన బోధనలు. వీటి ద్వారా నేను చాలా ప్రభావితుడైనాను. నేను జల్సా చూడనిచో, మిమ్ములను దర్శించనిచో నా జీవితములో ఎంతో కోల్పోయేవాడిని. ఇకపై నా జీవిత లక్ష్యము నెరవేరినదని నేడు నేను భావించుచున్నాను.

వారొక పడవను తమ కాళ్ళపై పెట్టుకొని కూర్చొని వుండిరి. నేను అడగగా వారిట్లనిరి. ఇదొక కానుక. దీనిని మేము మీ కొరకు తీసుకొచ్చినాము. ఈ పడవ శాంతి పడవ. "అందరిని ప్రేమించు–ఎవ్వరిని ద్వేషించకు'' అను పడవ ఇది. ఇందులో ప్రయాణించిన వారే సురక్షితముగా ఉండెదరు. ఇది అహ్మదియ్యత్ పడవ. పడవ కానుకగా ఇచ్చుటకు మరో భావమేమనగా మా దేశ ఆర్థిక వ్యవస్థ దీనితో ముడివున్నది. అక్కడ పడవ నడుపు వారు ఎక్కువ వున్నారు. కనుక మా దేశము కొరకు ప్రత్యేక దుఆ చేయండి అని కూడ తెల్పిరి.

వారితో పాటు మరొక అతిథుడు కూడ గలదు. వారు అక్కడ ఎస్టెంబ్లెష్ మెంట్ ఆరోగ్య శాఖలో డైరెక్టర్‌గా కొనసాగుచున్నారు. వారు హాస్పటెల్‌ను గూర్చి ప్రస్తావిస్తూ నాకు కృతజ్ఞతలు తెల్పినారు. వారిట్లనిరి. నేను ఇక్కడికి వచ్చి ఇస్లాంను గూర్చి అనేక విషయాలను నేర్చుకున్నాను. వీక్షించినాను. నేను ప్రపంచములోని అనేక దేశాల పర్యటణలు చేశాను. ధార్మిక, రాజకీయ సమావేశాలలో కూడ పాల్గొన్నాను. అమెరికా మరియు యూరప్ వంటి దేశాలలో కూడ పర్యటించాను. కాని నేటివరకు ఇలాంటి ఒక పటిష్ట వ్యవస్థను, స్వచ్ఛమైన ఇస్లాంను, ఇస్లాం అందమైన ముఖ చిత్రమును ఎక్కడ చూడలేదు. నేను ఇక్కడ చూసినటు వంటి విధేయతను మరెక్కడా కూడ చూడలేదు. ఖిలాఫత్ పట్ల వీరికి ఉన్నటు వంటి అనుభంధముకు కూడ మరెక్కడ ఉదాహరణ లభించదు. మరల ఇట్లనిరి. ఇక్కడ జమాఅత్ సభ్యులు ఖలీఫాను అభిమానించి నంతగా ప్రపంచములో మరెక్కడ కూడ ఏ ధార్మిక నాయకుడిని, రాజకీయ నాయకుడిని అభిమానించరని నేను నా పూర్తి అనుభవంతో ఎలుగెత్తి ప్రకటిస్తున్నాను. నేను ఈ సత్యాని స్వీకరిస్తున్నాను అని కూడ వారు తెల్పిరి.

మరల డాక్టర్ మోర్జావూ గారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. మేము మనస్పూర్తిగా ఈ సత్యాన్ని స్వీకరిస్తున్నాము. మేము చూసినది ఎంతటి సత్యముతో కూడినదనగా దానిని ఎవరు కూడ ఖండించలేరు. మమ్ములను, మా మనస్సులను నేటి నుండి సంపూర్ణముగా మీకై అంకితం చేస్తున్నాము. మేము విన్నది, మేము చూసినది సత్యమని భావిస్తున్నాము. వాటికి అనుగుణముగా నడుచుకొనుటకు పూర్తి సహాయ శక్తులతో ప్రయత్నించెదము.

బోస్నియా నుండి కూడ 74 మంది సభ్యులతో కూడిన ఒక బృందం జల్సాలో పాల్గొనుటకు వచ్చినది. వారిలో అక్కడి ప్రాంతీయ ఒక స్వచ్ఛంద

సంస్థను స్థాపించి నడిపించుచున్న యాస్మీన్ స్ప్రియాచ్ గారు కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి. వారిట్లనిరి. మీ వాఖ్యములలో ఇస్లాం, ఇస్లాం వ్యవస్థాపకుల పట్ల మీ ప్రేమ, ప్రేమను పంచుచున్నారని తెలుస్తున్నది. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి మీ ఉపదేశము మనస్సును ప్రభావితం చేసెను. ఈ పనులే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసేవారు. వచ్చే జల్సా ఇంత కంటే గొప్పగా జరగాలని నేను దుఆ చేయుచున్నాను. ఈ జల్సా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో శక్తిని, ఐక్యతను పెంచుటకు ఉపయోగపడుగాక!

శ్రీమతి యమీనా చాశ్వేస్ గారిట్లనిరి. ఆధ్యాత్మిక పరంగా మృతుడైన వ్యక్తికి ఒక క్రొత్త ఆత్మ కలిగించు శక్తి, సామర్థ్యము జల్సా వాతావరణములో యున్నవని ఈ జల్సాలో పాల్గొని నేను తెలుసుకున్నాను.

మరల ఎల్మా క్రేమిస్ గారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. నన్ను ఇంత గొప్ప జల్సాలో పాల్గొనుటకు ఆహ్వానించినందుకు ముందుగా జమాఅత్ సభ్యులకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఆతిథ్య విధానం, జల్సా కోసం చేసిన ఏర్పాట్లన్నియు నన్ను చాలా ప్రభావితురాలిని చేశాయి. అన్నిటికన్న ముఖ్యమైన విషయమేమనగా ఎల్లప్పుడు చిరునవ్వు చిందించే ముఖాల మధ్య నా వారపు చివరి రోజులు గడవడం నిజంగా నా అదృష్టముగా భావిస్తున్నాను.

అక్కడ బైఅత్ కార్యక్రమము కూడ నిర్వహించడం జరిగింది. 16 దేశాలకు చెందిన 37 మంది అక్కడ బైఅత్ చేయు భాగ్యమును పొందినారు. వాటిలో అల్బానియా, సర్బియా, హాలెండ్, జర్మని, చిచేన్యా, రోమాన్యా, కోసూవే, బెల్జియం, సిరియా, టర్కి, అజ్బకిస్తాన్, లెబ్నాన్, సెనిగల్, ఘానా, గేంబియా, ఘని కినాకరి మొ॥దేశాల వారు పాల్గొన్నారు.

కోసూవే నుండి వచ్చిన ఒక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మిష్టర్ లెబ్నాట్ గారు తమ అభిప్రాయమును తెలియపర్చు ఇట్లనిరి. జల్సా సాలాన నాపై ఒక ప్రత్యేక ప్రభావంను చూపింది. ప్రత్యేకించి ఖలీఫా గారు వేదికను అలంకరించిన తరువాత సభికులను ఉద్దేశించి కూర్చొండి అని ఆదేశించగానే అంత పెద్ద సమూహం ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే కూర్చొని మౌనంగా ఉండిపోయారు. ఇలాంటి అద్భుత దృశ్యం ప్రపంచంలో మరెక్కడ నాకు కనిపించలేదు. జల్సాలో పాల్గొన్న తరువాత ఈ కార్యక్రమాలు 3 రోజులకు గాకుండా 30 రోజుల వరకు కొనసాగినచో ఎంత బాగుండును అనే ఆలోచనలు నాలో కలిగాయి. బైఅత్ చేయాలనే ఉద్దేశమే నాలో లేకుండెను. కాని ఇక్కడి దృశ్యాలను చూసిన తరువాత ప్రభావితుడనై, బైఅత్ చేయాలనే ఆలోచనలు కలిగాయి. ఫలితముగా బైఅత్ కార్యక్రమములో నాకు తెలియకుండానే నా చేయి నా ముందున్న వ్యక్తి భుజంపైకి వెళ్ళింది. ఆ తరువాత బైఅత్ పదాలు కూడ నోటి ద్వారా ఉచ్ఛరించడం జరిగింది. అలా నేను బైఅత్ చేశాను. అంత మాత్రమున నేను కేవలం బాహ్యముగా బైఅత్ చేశానని భావించకూడదు. నేను మనస్పూర్తిగా బైఅత్ చేశాను.

మరల ఆజిర్ బైజాన్ నుండి ఆఘాసిఫ్ గారు జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేశారు. ఆధ్యాత్మికతతో కూడిన ఇంతటి ఉన్నత స్థానములను చూసెదనని నేను కలలో కూడ ఊహించలేదు. మురబ్బి మహమూద్ గారు నాకు జమాఅత్‌ను గూర్చి వారి సిద్ధాంతాలను గూర్చి పరిచయం చేసేవారు. ఆ సమయంలో వారు చెప్పేవన్ని అసత్యాలని, అబద్ధమని నేను భావించేవాడిని. నేను వారి మాటలు వినగానే తిరస్కరించే వాడిని. కాని నిజాయితికి ఉన్న శక్తి నన్ను ఇంత త్వరగా తనవైపు లాక్కుంటుంది అని నేను ఎన్నడు ఊహించలేదు. నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ సత్యమైనది, దాని సిద్ధాంతాలు పటిష్టమైనవి. వీడియోలలో చూసే దృశ్యాలను నేను ఇక్కడ నా కన్నులతో ప్రత్యక్షముగా చూస్తున్నాను. జల్సా సమయంలో అనేకులను కలుసుకునే అవకాశం లభించింది. కాని అందరిని కలిసినప్పటికి అందరి నుండి ఒకే భావన నాకు లభించేది. ఇది ఒక జమాఅత్. నిశ్చయముగా ఇది సత్యతకు ఒక గొప్ప నిదర్శనం. మీతో పాటు బైఅత్ చేయు భాగ్యమును అల్లాహ్ తాలా నాకు కల్పించాడు. మొదటిసారిగా నాకు ఈ విషయంను తెల్పినప్పుడు నాకు నమ్మకం కలుగలేదు. నిజముగానే నేను వర్తమాన ఖలీఫా గారి చేతిపై చేయి పెట్టి బైఅత్ చేయుదునా అని నాలుగు ఐదుసార్లు అడిగి తెలుసుకున్నాను. అది నిజమని తెలుసుకోగానే నా కన్నుల వెంట కన్నీరు కారాయి. నేను అంతటి అదృష్టవంతుడిని కాదే అని ఆలోచించే వాడిని. ఆ తరువాత నేను దరూద్ షరీఫ్, అస్తాఘ్‌ఫార్‌లను అధికముగా చదవడం ప్రారంభించాను. బైఅత్ సందర్భము వచ్చేంత వరకు నేను ఏమి తినలేక పోయాను. మరే పని చేయలేక పోయాను. అల్ హందులిల్లాహ్ బైఅత్ చేయు సమయం ఆసన్నమైంది. అల్లాహ్ తాలా నాకు ఆధ్యాత్మిక శక్తిని, ఆధ్యాత్మిక సందర్భమును అందించినందున నేను బైఅత్ కార్యక్రమము తరువాత సాష్టాంగాములోకి వెళ్ళిపోయి నా లాంటి ఒక పాపాత్ముడికి, అల్పుడికి ఖలీఫా గారి చేతిపై బైఅత్ చేయు భాగ్యమును కల్పించినందుకు దేవుని కృతజ్ఞతలు తెలుపుకున్నాను. జల్సా తరువాత కూడ ఖలీఫా గారిని కలుసుకునే మరొక అవకాశం ఉంటుంది అని తెలుసుకున్నాను. నేను ఆ రోజంతయు ఎన్నో ప్రశ్నలను సిద్ధం చేసుకున్నాను. కాని ఖలీఫా గారిని కలిసిన సమయంలో అన్నింటిని మర్చిపోయాను. జల్సా తరువాత నేను నా దేశానికి తిరిగి వెళ్ళినప్పుడు నా ఈ ఆధ్యాత్మిక స్థితి ఏ విధముగా ఉంటుంది? అనే ప్రశ్న ఒక్కటే గుర్తుండి పోయింది. అందుకు ఖలీఫాగారు ఆ ప్రామాణికమును కొనసాగించుటకు నిత్యం ఫాతిహా అధ్యాయములోని ఎహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్, సిరాతల్లజీనా అన్ అంత అలైహింను మరియు అస్తఘ్‌ఫిరుల్లాహ్‌ను పదే పదే పఠించుము అని సూచించిరి. కావున రాబోవు సంవత్సరపు జల్సా వరకు నేను ఖలీఫా గారు సూచించిన మేరకు ఆచరించెదననే సంకల్పముతో వెళ్ళుచున్నాను అని తెల్పిరి. అల్లాహ్ తాలా వారి వినమ్రత, స్వచ్ఛతను అధికముగా పెంచుగాకా!.

కమాల్ లవాన్ లిబనాన్ గారిట్లనిరి. ఇంత పెద్ద సంఖ్యలో ఇంతటి చక్కటి ఏర్పాట్లు చేయుటయే నాకు ఈ జమాఅత్ సత్యమునకు మొదటి నిదర్శమైనది. వీరు ఖలీఫతుల్ ముస్లిమీన్ అని జల్స సందర్భమున ఒక మిత్రుడు నాకిట్లు తెలిపెను. అనంతరం నేను అహ్మదీయులతో వివిధ ప్రశ్నలు అడిగితిని. వారు నాకెంతో ప్రేమపూర్వకగా సమాధానాలిచ్చిరి. నా హృదయము అహ్మదియ్యత్ సత్యముతో సంతృప్తి చెందినది. వచ్చే సంవత్సరం వరకు నేను బ్రతుకుతానో లేదో అని భావించి ఇప్పుడే బైఅత్ చేయాలని నిర్ణయించుకొని నేను బైఅత్ చేసితిని.

ఫువాద్ గారిట్లనిరి. 2018 సం॥లో నేను బైఅత్ చేసినాను. కాని నా భార్య బైఅత్ చేయుటకు నిరాకరించెను. నీవు ఈ పుస్తకములను చదువు, ఇస్తిఖార చేసి అల్లాహ్ తఆలాతో సహాయము కోరుమని చెప్పితిని. మూడు నెలలు నా భార్య ఇస్తిఖార చేసెను. అనంతరం ఆమె స్వప్నములో ఇట్లు చూచెను. ప్రజలు ఒక చోట గుమికూడిరి. వారి మధ్యలో ఒక తెల్లటి పావురం వున్నది. ఈ పావురం ఏమిటని నా భార్య అడిగెను. ఇస్లాం ప్రచారము కొరకు ఈ పావురం ఖుదుస్ ప్రాంతమునకు వచ్చినదని ఒకరు సమాధానమిచ్చిరి. ఈ స్వప్నము వలన నా భార్యకు సత్యము తెలిసిపోయినది. ఈ జల్స అనగా 2019 సం॥లో పాల్గొని ఆమె బైఅత్ చేసినది. నా కుటుంబం మొత్తం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినందున నాకు చాలా ఆనందము కలుగుతుంది. ఇప్పుడు నేను నా బంధువులందరికి కూడ సమాచారము అందించెదను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ బైఅత్ చేసిన వారి విధేయత, విశ్వాసము, నమ్మకమును అల్లాహ్ తఆలా మరింత పెంచుగాక! మనలోని ప్రతి ఒక్కరు కూడ జల్స శుభముల నుండి లబ్ధి పొందేటట్లు చేయుగాక! మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులుగా చేయుగాక!

మీడియా కవరేజ్ గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంవత్సరం జర్మనిలో మొత్తం 13 మీడియా ఔట్ లెట్స్ ద్వారా జల్స కవరేజ్ చేయబడినది. ఇంకా ఇటలీ, స్లావస్కాయాలో ఆన్ లైన్ వార్తలు కూడ ప్రసారమైనవి. వీరి అంచనా ప్రకారము 2 కోట్ల 26 లక్షల మందికి సమాచారము అందినది.

అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా పెద్ద సంఖ్యలో జమాఅత్ పరిచయం అయినది. అల్లాహ్ తఆలా అన్ని విధాలా శుభదాయకము చేయుగాక!

సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ(జ్రత్ మిర్జా మ(స్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 05 జూన్ 2019 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఈదుల్ ఫితర్ ఖుత్బా.

మరొక పండుగ సందర్భమేమనగా, అల్లాహ్ తాలా ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసి ఇస్లాం ధర్మ ప్రచారం మరియు ధర్మమును వ్యాపింపజేయు బాధ్యతను తీసుకున్నాడు. అల్లాహ్ తాలా హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసి ఈ బాధ్యతను స్వయముగా తానే తీసుకున్నాడు. అలా చివరికి ఆ రోజు అనగా లియుజ్‌హిరహు అలా ద్దీని కుల్లిహి (తౌబహ్: 33) పూర్తి కావలసి యుండెను. నిశ్చయముగా ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే ఇస్లామీయ ధర్మశాస్త్రము సంపూర్ణమైనది. వారు అవతరించిన తరువాత ప్రపంచము మొత్తమునకు "తమ వద్ద విశాలమైన ఖాజనాలు ఉన్నటు వంటి ప్రవక్త అవతరించారని, మీరు వారి వద్దకు చేరుకొని మీకు కావలసింది అడిగి తీసుకొనుము " అని తెలుపడం జరిగింది. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి1, పుట 27-30, పండుగ ప్రసంగము ఆగష్టు 2, 1916).

హ(జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును వివరిస్తూ ఒక చోట ఇలా తెల్పిరి. " అల్లాహ్ తాలా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సయ్యదినా హ(జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఒకే బోధనైన పవిత్ర ఖుర్ఆన్ విద్యను ప్రపంచమంతటా వ్యాపింపజేసి జాతులన్నింటిని ఒకే జాతిగా తీర్చిదిద్దుటకు, మరియు ఏకేశ్వరుడైన తన వలే ప్రజలందరిని ఒకేతాటిపై నడిపించుటకు ఈ ప్రపంచములో అవతరింప జేసిరి. ఫలితముగా వారందరు ఒకే స్వభావం గలవారి వలే తమ దైవాన్ని గుర్తుచేసుకుంటూ, అతడే ఏకేశ్వరుడనే విషయానికి సాక్షిగా నిలబడుదురు. కావున మొదటి కాలంలో ఏర్పడవలసిన ఐకమత్యం మొదటి కాలంలో ఏర్పడింది. చివరి కాలంలో ఏర్పడవలసిన వివిధ జాతుల ఐక్యతకు పునాది చివరికాలంలో వేయబడింది. అనగా ఈ విషయాన్ని అల్లాహ్ తాలా ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే నిర్ణయించడం జరిగింది. ఈ రెండు రకాల ఐక్యతలు దేవుడు ఒక్కడే, అతనికి సాటి ఎవరు లేరని రెండవసారి దేవుని ఏకేశ్వరత్వానికి నిదర్శనముగా నిలవలసి యుండెను. ఎందుకనగా అతడు ఏకేశ్వరుడు కావున అతడు తన బాహ్యమైన, ఆధ్యాత్మికమైన వ్యవస్థలో కూడ ఏకత్వమునే మిత్రునిగా కోరుకుంటున్నాడు. " అతడు ఒంటరి వాడు, అందుకే అతడు ఏర్పాటు చేసిన ఈ బాహ్య మరియు ఆధ్యాత్మిక వ్యవస్థలలో కూడ ఏక స్వాభావికతను కోరుకుంటున్నాడు. " పైగా ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వం ప్రళయ దినము వరకు కొనసాగవలసి యున్నందున , మరియు హుజూర్ (స) ఖాతముల్ అన్బియా అయినందున వివిధ జాతుల ఐక్యత ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే పూర్తి కావాలని అల్లాహ్ కోరుకోలేదు. ఎందుకనగా ఈ స్థితి హుజూర్ (స) కాలంను అంతం చేస్తుంది. అనగా హుజూర్ (స) సమయం వారి జీవితంతోనే ముగిసింది అనే అనుమానాలు కలిగేవి. ఎందుకనగా హుజూర్ (స) చివరి కాలంలోనే పూర్తి చేయవలసిన పని వారి ప్రథమకాలంలోనే ముగిసిపోయేది. అందుకని అల్లాహ్ తాలా జాతులన్నింటిని ఒకే జాతిగా మార్చి, ఒకే ధర్మమును స్వీకరించునట్లు చేయు పనిని పూర్తి చేయుటకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు చివరి కాలానికి అనగా ప్రళయ దినానికి సమీపమైన కాలానికి ప్రత్యేకించాడు. పైగా ఆ పనిని పూర్తి చేయుటకు హుజూర్ (స) సమాజంలో నుండే మసీహ్ మౌవూద్ అనే పేరు గల ఒక ఉపాధికారిని నియమించాడు. వారే ఖాతముల్ ఖులఫా. మొత్తానికి ముహమ్మద్ కాలానికి ప్రారంభములో ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించగా, చివరలో వారి మసీహ్ మౌవూద్ అవతరించిరి. మసీహ్ మౌవూద్ అవతరించనంత వరకు ఈ ప్రపంచ పరంపర అంతం గాకుండా ఉండడం కూడ తప్పనిసరి. ఎందుకనగా అన్ని జాతుల మధ్య కూదుర్చవలసిన సఖ్యత ఆ ఉప ప్రవక్తృత్వాధికారికే అప్పగించబడి యుండెను. ఈ విషయము వైపు హువ అల్లజి అర్సల రసూలహు బిల్ హుదా వా దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహి (అస్సఫ్: 10) అను సూక్తి సూచిస్తుంది. అనగా తన ప్రవక్తకు సంపూర్ణ మార్గదర్శకమునిచ్చి సత్య ధర్మముతో అవతరింపజేసిన దైవమే సత్యదైవం. తద్వారా అతడు తన ధర్మమునకు అన్ని ధర్మాలపై ఆధిక్యతను చేకూర్చును. అనగా ఒక అంతర్జాతీయ విజయమును వారికి అందించబడును. ఆ అంతర్జాతీయ విజయం ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయంలో పూర్తి కాలేదు. అలా అని దేవుని భవిష్యవాణిలో ఎలాంటి మార్పులు రద్దు చేయడాలు ఉండవు. అందుకే ఈ సూక్తిని గూర్చి మన కంటే ముందు గతించిన పండిత పామరులందరు ఈ అంతర్జాతీయ విజయం మసీహ్ మౌవూద్ కాలంలో బహిర్గతమవును అని ఏకాభిప్రాయమును వ్యక్తపర్చిరి." (చశ్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23 పుట 90-91).

కావున ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కర్తవ్యమును మరియు సందేశమును సంపూర్ణస్థాయికి చేర్చుటకు ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదిత దుఆల ప్రతిఫలముగానే అల్లాహ్ తాలా వారి (స)కు మసీహ్ మౌవూద్ అనే నామముతో సత్యవంతుడైన ఒక శిష్యుడిని అనుగ్రహించెను. కావున ఆ సత్యవంతుడైన శిష్యుడు తమ ప్రియతమ నాయకులైన హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణ స్థాయిలో అనుసరించినందున అల్లాహ్ తాలా కూడ వారికి ఖుల్ యా అయ్యు హన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅ (ఆరాఫ్:159) అని ప్రకటించమని అనుమతినిస్తూ ఆదేశించిరి. అనగా మూసా (అ) పరంపరకు చెందిన మసీహ్‌ని యాచించినప్పుడు దానం చేయుటకు వారు తిరస్కరించారు కాని, ముహమ్మద్ (స) పరంపరకు చెందిన మసీహ్‌కి శిష్యరికం వలన విశాలమైన ధాన్యబంధారాలను అనుగ్రహించడం జరిగింది. అందువలన యాచకులను ఇవ్వడమేగాకుండా, ఇతరులను కూడ పిలిచి పిలిచి మరి దాన ధర్మాలు చేయమని సూచించడం జరిగింది. కావున ఈ విందు పంక్తిలో కూర్చొను అత్మవంతులైన ప్రతి క్రొత్త వ్యక్తి మనతో కలసినప్పుడు మనకు ఆనందం కల్గుతుంది, పండుగ అవుతుంది. ఇది ధర్మశాస్త్ర ఆదేశాలపై ఏకమవ్వనట్టి పండుగ. ఇలాంటి వ్యక్తులందరు ఆచరణాత్మకమైన జీవితముతో ఒకే ధర్మముపై ఏకమైనప్పుడు వచ్చినటు వంటి పండుగ అసలైన పండుగ, గొప్ప పండుగ అవుతుంది. నేటి కాలంలో ఇలాంటి పండుగను జరుపుకొను భాగ్యమును అల్లాహ్ తాలా మనకు అప్పగించాడు. కావున నేటి కాలంలో ఇలాంటి నిజమైన పండుగను జరుపుకొను భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించినప్పుడు ఈ పనిని మనం ఏ విధముగా పూర్తి చేయగలము అని మనం మన స్థితి గతులను పరీక్షించుకోవాలి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన కోసం రూపొందించిన కార్యాచరణపై పూర్తి స్థాయిలో నడిచినప్పుడే మనం తొందరగా ఆ నిజమైన పండుగను జరుపుకోవచ్చును. అంతేగాకా నేటి కాలంలో అల్లాహ్ తాలా మనకు అప్పగించిన ఈ కర్తవ్యాన్ని కూడ మనం సరైన రీతిలో నిర్వహించవచ్చును. హుజూర్ (అ) మనకు చేసిన ఉపదేశములలో నుండి కన్నింటిని నేను మీ ముందు సంక్షిప్తముగా ప్రస్తావించెదను. అదేమనగా ఏదేని అత్యాశతో అల్లాహ్‌ను ప్రేమించనట్టి స్వభావమును మనం కల్గి ఉండవలెను. మనం స్వభావం ఎలా ఉండవలె ననగా, మనం కేవలం అల్లాహ్ తాలాను ప్రేమించాలి. ఆ ప్రేమలో ఎలాంటి స్వార్థం ఉండకూడదు. నిండు మనస్సుతో ప్రేమించాలి.


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 15-22 AUG 2019 Issue No. 33-34

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 96)

మరల వారిట్లనిరి. ఖుర్‌ఆన్‌ను చాలా అధికముగా పారయణం చేయుము. అందుకు అనుగుణముగా మీరు నడుచుకుంటూ ఆదర్శవంతమైన నడవడిక ద్వారా ఇస్లాం ప్రత్యేకతలను, విశిష్టతలను ప్రపంచానికి చాటి చెప్పండి. (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 155).

మరల ఇట్లనిరి. " ప్రచారం కొరకు దైవభీతికూడ చాలా ముఖ్యం."

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 413)

కావున పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల అనుసారం నడుచున్నప్పుడే దైవభీతి ఏర్పడుతుంది. ఆదర్శవంతమైన జీవన విధానం అలవాటై పోతుంది. మరల ఇట్లనిరి. దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుము. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 265)

ఈ రెండు కూడ మీ కార్య నిర్వాహణలోని భాగాలే. మరల వారు (అ) జమాఅత్ సభ్యులనుద్దేశించి ఇలా ఉపదేశించిరి. " ఏకేశ్వరత్వంను ఏకీభవించడం, అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకోవడం, దైవ స్మరణలో లీనమవడం, తమ సోదరుల హక్కులను చెల్లించు విషయంలో జమాఅత్ సభ్యులు ఒక ప్రత్యేక ఆదర్శమును అలవర్చుకోవలెను." (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 95).

మరల వారిట్లనిరి. " నిజాయితితో ప్రాయశ్చిత్తం చేసుకొనుము. దేవున్ని నిజాయితితో, సత్యతతో ప్రీతి పాత్రుడిని చేసుకొనుము."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 191).

మరలవారిట్లు తెల్పిరి. " క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పుము." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 263)

"తహాజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పుము, నవాఫిల్‌ను అధికముగా సల్పుటకు ప్రయత్నించుము." (మల్ఫూజాత్ సంపుటి 3, ఉ ట 245).

మరల ఇట్లనిరి. " ధార్మిక విద్యను పెంపొందించుకొనుము."

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 275)

"ధార్మికతలో అభివృద్ధి చెందుము." (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 435).

మరల వారిట్లనిరి. " ఎల్లప్పుడు సత్యాన్ని అనుసరించుము." (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 115)

"సత్యమును పలుకుము, పొరపాటున కూడ మీ నోటి నుండి అసత్యము వెలువడకూడదు." మరల వారిట్లనిరి. " వ్యతిరేకుల కొరకు దుఆలు చేయుము. ఇస్లాంను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించని వారి కొరకు దుఆలు చేయుము." (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 74).

మరల వారిట్లనిరి. " క్రొత్తగా చేరువారు పట్ల సఖ్యతతో వ్యవహ రించుము, క్రొత్త వారు మీలో చేరుదురు, క్రొత్త ఆత్మవంతులు చేరుదురు, ఈ సమూహాన్ని పెంచువారు వచ్చెదరు, వారితో మంచిగా వ్యవహ రించుము. మీ ఆచరణాత్మక నడవడికతో వారికి శిక్షణనివ్వుము. వారితో మంచిగా వ్యవహరించుము, మిమ్ములను చూసి వారు నేర్చుకొను నట్టి నడవడికను మీరు ప్రదర్శించవలెను." (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 349)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సందర్భాలలో మనకు చేసిన ఉపదేశాల సారంశమును చాలా సంక్షిప్తముగా నేను మీ ముందు ప్రస్తావించాను. కావున ఎంతో జాగ్రతగా మనం బైఅత్ హక్కును నెరవేర్చుటకు, మనకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చుటకు ప్రయత్నించ వలెను. ప్రపంచము మొత్తానికి ఒక ప్రవక్తను పంపడం దేవుని పని. ప్రపంచము కొరకు సంపూర్ణమైన, సన్మార్గమైన ధర్మశాస్త్రమును అవతరింప జేయడం దేవుని పని. అదే విధముగా ఆ ధర్మమును, ధర్మశాస్త్రమును పూర్తి స్థాయిలో ప్రపంచము మొత్తం వ్యాపింపజేయడం, సందేశాన్ని అందించడం కొరకు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింప జేయడం దేవుని పని. కాని పండుగ చేసుకొను బాధ్యతను అల్లాహ్ తాలా మనకు అప్పగించాడు. కావున నిజమైన పండుగను జరుపుకొనుటకు మనం ఏ విధముగా ఇంత పెద్ద సమూహాన్ని ఏకం చేయగలమనే విషయాన్ని మన జమాఅత్ సభ్యులు తప్పకుండా ఆలోచించాలి?. ఎందుకనగా దేవుని వాఖ్యములపై అందరు ఏకమైనప్పుడే అది నిజమైన, స్వశ్ఛమైన పండుగ అనబడుతుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. హజ్రత్ ఏసు క్రీస్తు (అ) ఒక భవిష్యవాణితో కూడిన దుఆ చేసిరి. అదేమనగా, " ఓ మా తండ్రి! ఆకాశంపై ఉన్నటువంటి నీ పవిత్రతయే సుత్తించబడును. నీ అధికారం ఏర్పడును గాకా!, ఆకాశంపై నీ ఇష్టాయిష్టాలు కొనసాగి నట్లుగా భూమండలంపై కూడ కొనసాగును గాకా!, స్థిరపడును గాకా!, " ఈ దుఆ ద్వారా సాధారణముగా దేవుని అధికారం భూమండలంపై లేదని భావించసాగారు. కాని వాస్తవానికి బైబిల్‌లోనే " ఆకాశంపై ఉన్నట్లుగానే భూమండలంపై కూడ దేవుని అధికారం గలదు." అని కలదు. ఈ రెండు మతేయి కి చెందిన సూక్తులే. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఈ విధముగా దుఆ చేసినందున వారి (అ) దృష్టిలో దేవుని అధికారం భూమండలంపై లేదని మనం భావించుకోరాదు. ఇది కేవలం హజ్రత్ మసీహ్ (అ) చేసిన దుఆ మాత్రమే. వాస్తవానికి ఈ దుఆ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణను గూర్చి చేయడం జరిగింది. ఏ విధముగానైతే దేవుడు ఏకేశ్వరుడిగానే ఉన్నాడో అదే విధముగా ప్రపంచ జనులందరిని ఏకం చేయుటకు ఒకే ప్రవక్తను అవతరింపజేయుమని అర్థం గలదు. ఈ దుఆలో దాగివున్న మరొక విషయమేమనగా ఏ విధముగానైతే ఆకాశంపై ఆకాశపు అన్ని మూలలలో దేవదూతలు దేవున్ని స్తుత్తించుతు, కీర్తించుతూంటారో అదే విధముగా భూమండలంపై కూడ అన్ని ప్రాంతాలలో దేవున్ని స్తుత్తించు, కీర్తించు ప్రజలు తయారు కావాలి. కావున ప్రపంచ నలుమూలలో ఇలాంటి వ్యక్తులను తయారు చేయడం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ బాధ్యత. కాని మనం దేవున్ని స్తుత్తించుచు, అతని పవిత్రతను కీర్తించుచు, అతని బోధలనకు అనుగణముగా నడుచుకుంటున్నామా? అని మనలను మనం పరిశీలిన చేసుకోవాలి. మనం జరుపుకుంటున్నటు వంటి ఈ పండుగ కొరకు మనం చాలా ఏర్పాట్లు చేసుకుంటాము. సాధ్యమైనంత మేరకు దుస్తువుల నుండి రుచికరమైన భోజనాల వరకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటాము. దీని ద్వారా మనం ప్రయోజనం పొందుటకు ఈ ఖర్చు చేయడం లేదు. కేవలం సామూహిక సంతోషంను పొందడం కోసం చేస్తుంటాము. అల్లాహ్ తాలా ఆనందించుము అని ఆదేశించినందునే నిశ్చయముగా మనం ఆనందోత్సవాలను జరుపుకుంటు న్నాము. ఇది కూడ దేవుని ఆదేశాలలో ఒక ఆదేశము. కాని దీని ద్వారా మనకు ఎలాంటి బాహ్యామైన ప్రయోజనం చేకూరడం లేదు. కాని ఆధ్యాత్మికమైన ప్రయోజనం చేకూరుతుంది. అల్లాహ్ తాలా రమజాన్ మాసం తరువాత పండుగ చేసుకొనుము, ఈ రోజు ఆనందోత్సవాలు జరుపుకొనుము, రుచికరమైన భోజన, పానియాలను తీసుకొనుమని ఆదేశించినాడని మనం సదుద్దేశంతో పండుగ జరుపుకున్నచో ఖచ్చితముగా మనకు ప్రయోజనం చేకూరుతుంది. కాని ఇంత కంటే ఎక్కువ సంతోషమును, ఆనందమును పొందడం కొరకు, ప్రపంచీకులందరిని ఏకం చేయుటకు తన ప్రవక్తను అవతరింపజేసి అల్లాహ్ తాలా చేసిన ఏర్పాట్ల వైపు ఉండవలసిన ఉత్సాహాం, శ్రద్ధ మనలో ఎవరికి సరిగా లేదు. ఆ ప్రవక్త సందేశమును వ్యాపింపజేయవలసిన విధముగా మనం వ్యాపింపజేయడం లేదు. సంఖ్యా బలంను పెంచుకొనుటకు మనం మన వంతుగా చేయవలసిన ప్రయత్నంను చేయడంలేదు.

(రాబోవు సంచికలో చదువుము).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz